జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 186 | హైదరాబాద్, ఏప్రిల్ 28 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# దేశ రాజకీయాల్లో నావంతు పాత్ర పోషిస్తా: కేసీఆర్

## ఫ్రంట్లు, టెంట్లు లేకుండా కొత్త పంథాలో ముందుకు వెళతాం




హైదరాబాద్ : దేశంలో అన్ని వనరులున్నా.. వాటిని వినియోగించుకునే పద్ధతి లేదని సీఎం కేసీఆర్ అన్నారు. టీఆర్ఎస్ ప్లీనరి ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. దేశంలో మూస ధోరణిలో మూస రాజకీయాలు నడుపుతున్నారని, దేశానికి ఉజ్వలమైన ప్రస్థానం, అద్భుతమైన ఆవిష్కరణలు తెచ్చేటటువంటి అంశాలు రావడం లేదని ఆరోపించారు. ఇవి చూస్తుంటే చాలా బాధ కలుగుతుందన్నారు. 'ఏం లేని సింగపూర్‌కు వెళ్లే టూరిస్ట్‌ల సంఖ్య ఎంత? భారతదేశానికి వచ్చే టూరిస్ట్‌ల సంఖ్య ఎంత?. ప్రపంచవ్యాప్తంగా టూరిస్ట్, సర్వీస్ సెక్టార్లు అద్భుతంగా పురోగమిస్తున్నాయి. దేశం బాగుపడడానికి, దేశం అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉన్న సెక్టార్లు. ప్రపంచంలోనే చాలా క్లీన్ బీచ్, అందంగా ఉండే బీచ్ బంగర్ ఐలాండ్ లక్షద్వీప్‌లో ఉంది. అక్కడి ఎవరూ రావడం రారు.. ఎవర్నీ రానియ్యం.. దానికి ప్రతిబంధ కాలు.. ఉన్న వనరులను వాడుకునేందుకు పరిస్థితి లేదని' ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదీ మన దౌర్భాగ్యం..
'నేను ముఖ్యమంత్రి అయిన కొత్తలో సింగపూర్ వెళ్లాను. అక్కడ ఎక్కడ ఏమీ లేవు ఓ బొమ్మ తప్ప. భారతదేశంలో ఉన్నటువంటి సహజమైన జలపాతాలు, అటవీ సంపద, వన్య మృగ సందప, శిల్పకళావైభవం, ఆర్ట్స్, పెయింటింగ్స్ ఇంకా ఎక్కడైనా ప్రపంచంలో ఉన్నాయా? అంత గొప్పదనాన్ని వదిలి బొమ్మ వద్ద పిచ్చోళ్ల లెక్క ఫొటోలు దిగుతున్నం. మన దౌర్భాగ్యం ఇది. ప్రపంచమంతా మన దగ్గరకు రావాల్సింది పోయి.. మనం ఎక్కడికిపోతున్నమని నా బాధ్యత వ్యక్తం చేశాను. నేను ఒక్కటే చెబుతున్న.. కలలు కనవచ్చు.. వాటిని సాకారం చేసుకోవచ్చు. అది తెలంగాణ నిరూపించింది. 1987లో శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో కేరళకు వెళ్లాను. అక్కడ అధికారులో మాట్లాడితో మాకు చాలా కష్టం ఉందని చెప్పారు. (మిగతా 2లో..)

## దేశానికి తెలంగాణ తరహా అభివృద్ధి కావాలి: కేటీఆర్



కేంద్రానిది అంతులేని వైఫల్యాల చరిత్ర అని మంత్రి కేటీఆర్ అన్నారు. హెచ్ఐసీసీలో జరిగిన టీఆర్ఎస్ పార్టీ ప్లీనరీలో పాల్గొన్న ఆయన కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. నరేంద్రమోడీ రైతు విరోధి అన్న కేటీఆర్.. రైతుల ఆదాయం డబుల్ చేస్తామని కష్టాలు డబుల్ చేసిందని విమర్శించారు. మోడీ హయాంలో మహిళలకు మళ్లీ కట్టెల పొయ్యే దిక్కైందన్న ఆయన.. ఆత్మ నిర్భర్ భారత్ పేరు చెప్పి మనోనిబ్బరం కోల్పోయేలా చేస్తున్నారని మండిపడ్డారు. మనం చెల్లించే పన్నుల ద్వారా వసూలైన సొమ్మును కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఖర్చు పెడుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఎన్టీఆర్ చరిత్ర సృష్టిస్తే సీఎం కేసీఆర్ హిస్టరీతో పాటు జాగ్రఫీ కూడా క్రియేట్ చేసిందని కేటీఆర్ అన్నారు. దేశానికి బువ్వ పెడుతున్న రాష్ట్రాల్లో మనది నాలుగవదని చెప్పారు. మన పథకాలైన రైతు బంధు, మిషన్ భగీరథ, టీఎస్ ఐపాస్?లను కేంద్రం కాపీ కొడుతోందన్న కేటీఆర్.. వీటిని బట్టి చూస్తే దేశానికి తెలంగాణ తరహా అభివృద్ధి కావాలని అభిప్రాయపడ్డారు. అందుకే దేశ రాజకీయాల్లో టీఆర్ఎస్ కీలక పాత్ర పోషించాలని తీర్మానం చేసినట్లు చెప్పారు.

## ఆ 8 రాష్ట్రాలు పెట్రోలుపై వ్యాట్ తగ్గించాలి : మోదీ



న్యూఢిల్లీ : పెట్రోలు, డీజిల్‌లపై ఎక్సయిజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని, ఆ ప్రయోజనాన్ని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు బదిలీ చేయడం లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (వ్యాట్)ను కొన్ని రాష్ట్రాలు తగ్గించలేదని, దీనివల్ల ప్రజలకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. ఇప్పటికైనా ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో కోవిడ్-19 మహమ్మారి పరిస్థితి గురించి ముఖ్యమంత్రులతో బుధవారం జరిగిన సమావేశంలో మోదీ మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్ళకు సంబంధించిన వేరొక అంశం గురించి మాట్లాడాలని అనుకుంటున్నానని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ, యుద్ధం జరుగుతోందని, ఈ పరిస్థితి సరఫరాల వ్యవస్థపై ప్రభావం చూపుతోందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో సవాళ్ళు రోజు రోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ సంక్షోభం అనేక సవాళ్ళను తీసుకొస్తోందన్నారు. (మిగతా 2లో..)

## రూ. 27 లక్షల కోట్ల లెక్క చెప్పండి: రణ్‌దీప్ సుర్జేవాలా



పెట్రో ధరలు తగ్గించాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్రమోడీ విజ్ఞప్తి చేయడంపై కాంగ్రెస్ ఫైర్ అయింది. కేంద్రం ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించి ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పాలని సూచించింది. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా వెల్లడించారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్?పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్?పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారని మండిపడ్డారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు దయచేసి పెట్రోల్‌పై పెంచిన 18.42, డీజిల్‌పై పెంచిన రూ.21.80 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని (మిగతా 2లో..)

## మీరు సెస్ తగ్గించండి :కేటీఆర్



పెట్రో ధరలను రాష్ట్రాలు తగ్గించాలన్న ప్రధాని నరేంద్రమోడీకి మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం కారణంగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. రాష్ట్రాలు వ్యాట్ తగ్గించడం లేదంటున్న ప్రధాని.. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏనాడు పెట్రో ఉత్పత్తులపై పన్ను పెంచలేదని చెప్పారు. కేవలం ఒక్కసారి రౌండాఫ్ చేశామని ట్విట్టర్?లో ట్వీట్ చేశారు. మీరు మాట్లాడుతున్న కో ఆపరేటివ్ ఫెడరలిజం ఇంటె ఇదేనా అని మోడీని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న సెస్ కారణంగా రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 41శాతం వాటా దక్కడం లేదని కేటీఆర్ చెప్పారు. సెస్ రూపంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి 11.4శాతాన్ని లూటీ చేస్తోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (మిగతా 2లో..)

## తెలంగాణ ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నాయి



హైదరాబాద్ : గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. జలసౌధలో బోర్డు చైర్మన్ ఎంపీ సింగ్ ఆధ్వర్యంలో జరగ్గా.. తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్‌రావు, ఓఎస్‌డీ దేశ్‌పాండే, ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి, ఈఎన్సీ నారాయణరెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గెజిట్ నోటిఫికేషన్ అమలు, బోర్డు నిర్వహణ, ప్రాజెక్టుల డీపీఆర్‌లపై తదితర అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్ మాట్లాడారు. చనకా, కొరాటా, చౌటుపల్లి హన్మంతురెడ్డి డీపీఆర్‌లపై చర్చించినట్లు పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## రేషన్ కార్డుల ఏరివేతపై సుప్రీం కోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ: తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేతపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. సరైన పరిశీలన లేకుండా ఎలా తొలగిస్తారని అత్యున్నత ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణలో 19 లక్షల రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేసిన విషయంలో కోర్టు పై వ్యాఖ్యలు చేసింది. కాగా తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. (మిగతా 2లో..)




# కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగలేదు..

## అప్రమత్తంగా ఉండాలి: సీఎంలతో మోదీ



న్యూఢిల్లీ: దేశంలో కోవిడ్-19 ముప్పు పూర్తిగా తొలగలేదని, అంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలోని కోవిడ్ పరిస్థితిపై ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని బుధవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ జరిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. థర్డ్ వేవ్ అనంతరం భారీగా తగ్గిన కేసులు, మరణాల మళ్లీ పెరుగుతుండటం, నాలుగో వేవ్ వచ్చే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతుండగా, దేశంలో కొత్తగా (మిగతా 2లో..)

# దేశ రాజకీయాల్లో నావంతు పాత్ర పోషిస్తా: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)
మాకు భూభాగం తక్కువ, మంచి స్పైసెస్ పండే రాష్ట్రం.
మామూలు రూరల్ ఏరియాలో ఎకరానికి రూ.3కోట్లకు ధర ఉందని, ధరలు సేకరించలేక పోతున్నాం అని చెప్పారు. అదే అర్బన్ ఏరియాలు కొచ్చిన్, త్రివేండంలో ఎకరానికి రూ.10 కోట్లు-12కోట్లు ఉందని 1987లో చెప్పారు. ఇబ్రహీంపట్నంలో సత్యనారాయణ అనే ఎమ్మెల్యే మిత్రుడు ఉండేవాడు. ఆయన ఇప్పుడు లేడు.. ఆయన విజ్ఞాన వంతుడు. మాతో కమిటీలో ఆంధ్రాకు చెందిన తులసీదాస్ వచ్చారు. వారితో మాటల సందర్భంలో ఇవాళ కేరళను చూస్తుంటే బాధ కలుగుతుంది. ఏదో ఒక రోజుకు తెలంగాణ రాష్ట్రం వస్తది?.. వస్తే కేరళలాగే భూముల ధరలు కూడా పెరుగుతయ్.. తెలంగాణ అలా ఉందని చెప్పాను. నాకే ఆశ్చర్యం కలుగుతుంది. ఎలా చెప్పానో నాకే తెలియదు. భగవంతు ప్రేరణో ఏంటో. మిత్రుడు నిరంజన్‌రెడ్డి వనపర్తికి తీసుకెళ్తే.. బస్సులో టౌన్ వెళ్తున్న సమయంలో ఎకరం భూమి ఉందని అడిగితే రూ.5కోట్లు ఉందని చెప్పిండు. ఊరి బయటకు వచ్చిన తర్వాత అడిగితే రూ.4కోట్లకు ఎకరం ఉందని చెప్పారు. ఇవాళ తెలంగాణ యావత్ ప్రజలు ఇబ్బందులు పడి అమ్ముకునే పరిస్థితులు లేవు. బ్రహ్మాండంగా భూముల ధరలు పెరిగనయ్. ఇంకా రాబోయే రోజుల్లో హైదరాబాద్‌కు వంద, 150 కిలోమీటర్ల రేడియస్‌లో మనకు కోట్లలోకి భూముల ధరలు వెళ్లే అవకాశం ఉంది. ఈ రకంగా తెలంగాణ పురోభివృద్ధి తెలంగాణ సాధిస్తున్నదని' పేర్కొన్నారు.
స్థిరచిత్తంతో పని చేస్తే అమెరికాను మించిన ఆర్థికశక్తిగా భారత్ 'భారతదేశానికి కూడా ఒక్కటే ఒక్క మాటలో చెప్పాలంటే.. మనసు పెట్టి చేస్తే, స్థిరచిత్తంతో పని చేస్తే అమెరికానుమించిన ఆర్థికశక్తిగా భారతదేశం మారే అవకాశాలు సుసంపన్నంగా ఉన్నయ్. ప్రకృతి వనరులు, మానవ వనరులు, యువశక్తి, వాతావరణం, పర్యావరణం అన్నీ అనుకూలంగా ఉన్నయ్. అన్నీ ఉండి ఆగమైపోయిన భారతదేశానికి.. అందులో భాగంగా సఫరవుతున్న మనకు ఒక విముక్తి రావాలే. దాని కోసం తప్పకుండా నూటికి నూరు శాతం విజయం సాధిస్తామనే ఆలోచనన నాకున్నది. అది తప్పకుండా ఎజెండా ముందుకు పోతున్నదని అనుకుంటున్న. మన వంతు ప్రయత్నంగా దేశానికి ఒక కొత్త ఎజెండాను సెట్ చేసేందుకు ఓ సైనికుడిలా తప్పకుండా సభ ఆదేశాలను పాటించి నేను పని చేస్తానని మనవి చేస్తున్నాను' అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.
ఎమ్మెల్యేలు ధాన్యం కొనుగోళ్లు జరిపించాలి..
ఈ మధ్య ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం మనమంతా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నాం. శాసన సభ్యులంతా అందరు ఎక్కడికక్కడ ఒక్క గింజ కూడా ఇతరులకు అమ్మనివ్వకుండా కొనుగోలు కేంద్రాలను తెరిపించి, పూర్తిగా ధాన్యం సేకరించాలి. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. అన్ని కార్యక్రమాలను కొనసాగిస్తూనే.. కొత్త ఆలోచనలు కొనసాగిస్తూనే మన రాష్ట్రాన్ని మనం ఇలాగనే కొనసాగిద్దాం. ఒక మిత్రుడు ఎవరో అన్నారు జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలంటే చాలా వనరులు కావాలి. చాలా డబ్బులు కావాలి. కేసీఆర్ మీరు ఎట్లా సమకూర్చుకుంటరని అడిగారు. తెలంగాణ నుంచి వెళ్తున్నరు కదా.. ఆ ప్రేరణ ఎట్ల అన్నరు. నేను ఒకటే చెప్పిన.. మా పార్టీకి నిబద్ధత కలిగినటువంటి 60లక్షల మంది సభ్యులున్నరు.
ఒకరు కాదు ఇద్దరు కాదు. ఆ సభ్యులు కోటి రూపాయలు ఇచ్చే వారున్నరు.. పది రూపాయలు, వెయ్యి రూపాయలు, లక్ష రూపాయలు ఇచ్చేవారున్నరు. వేం తెలంగాణలాగనే.. దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి వెళ్తున్నం. మీ దీవెన కావాలని పార్టీ ఒక పిలుపునిస్తే.. యావరేజ్‌గా తలకు వెయ్యి పంపినా రూ.600కోట్లు అవుతాయని చెప్పిన. ఇవాళ నాకు రంది లేదు. ఎందుకు రంది లేదంటే ఒక్కో వక్త.. గంట కాదు రెండు గంటలు మాట్లాడేలా తయారయ్యారు. నేను ఆపాల్సి వస్తున్నది. చివరికి ఇవాళ అన్ని తీర్మానాలను పాస్ చేసుకోగలిగినం. తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్షగా నిలబడేటటు వంటి, పర్మినెంట్‌గా తెలంగాణకు కంచుకోటగా ఉండేటటువుంటి గొప్ప పార్టీగా నిర్మాణం జరిగింది. అది సజీవంగా నా కండ్ల ముందు కనబడుతున్నది' అని సీఎం కేసీఆర్ అన్నారు.

# టీఆర్ఎస్ పాలనకు నూకలు చెల్లాయ్..

- టీఆర్ఎస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది
- కెసిఆర్ కి బిజెపి భయం పట్టుకుంది
- మత రాజకీయాలు చేసేది కేసీఆరే
- బంగారు తెలంగాణ చేసిండ్రా ..?
- "అరాచకాల కు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ..!
- అప్పుల కుప్పగా తెలంగాణ..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ ఏప్రిల్ 27 ప్రజాపాలన : తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి ఇరవై ఒక్క ఏళ్ల లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ పార్టీగా అవతరించిందని , తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ ఎనిమిదేళ్లలో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి, అరాచకాల కు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను మార్చారని ,ప్రశ్నిస్తే అక్రమ కేసులు, వేధింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలు, అత్యాచారాల తో , మత రాజకీయాలతో ప్రజా , రైతు ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వం గా టిఆర్ఎస్ ప్రభుత్వంమారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వందలాది మంది ఆత్మహత్యలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యం ఖునీ అవుతుందని, ప్రజల మానప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . టిఆర్ఎస్ ప్రభుత్వానికి కౌంట్డౌన్ స్టార్ట్ అయిందన్నారు. ఎనిమిదేళ్ళ కెసిఆర్ పరిపాలన లో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోచుకోవడం దాచుకోవడం టిఆర్ఎస్ నైజంగా మారిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ కె చెందుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు కూడా సక్రమంగా చేయలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని , ప్రభుత్వ హామీలు సంక్షేమ పథకాలు కొనసాగించడానికి సర్కార్ భూములు అమ్ముకునే దౌర్భాగ్య స్థితిలో ఉండడం దారుణమన్నారు. అందుకే ప్రజా వ్యతిరేకత, ఓటమి భయంతో కెసిఆర్ రాజకీయ వ్యూహాల కు పదును పెడుతున్నారని , సర్వేలపై ఆధార పడుతున్నారని ఆయన తెలిపారు. లోగడ పలు ఎన్నికల్లో కేసీఆర్ అంచనాలు సర్వే ఫలితాలు తప్పా యా ని , అందుకే గతిలేక ప్రశాంత్ కిషోర్ లాంటి రాజకీయ వ్యూహకర్తల తో సహాయంతో రాబోయే ఎన్నికల్లో గట్టెక్కడానికి ప్రయత్నిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రజలందరూ తమ వైపే ఉన్నారని చెప్పుకునే కెసిఆర్ కు ప్రశాంత్ కిషోర్ రాజకీయ వ్యూహాలతో అవసరం రావడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యూనిస్ట్ పార్టీలు, టిడిపి, టిఆర్ఎస్ లు అన్నీ ఒకే గూటి పక్షులని, బీజేపీని ఎదుర్కోవడానికి ఆ పార్టీలన్నీ రాబోయే కాలంలో ఏకం కాబోతున్నాయని చెప్పారు . తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పుట్టి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో హైదరాబాదులో నిర్వహించి న ప్లీనరీ పూర్తిగా కుటుంబ ఎజెండా ఉత్సవ వేడుకలని ఆయన విమర్శించారు. తెలంగాణలో న్యాయం, ధర్మం బ్రతకాలంటే మరో ఉద్యమం మొదలు పెట్టాల్సిందే నని, కల్వకుంట్ల కుటుంబ కబంద హస్తల నుండి తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఆ దిశగానే తెలంగాణలో టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బిజెపి ఎనలేని పోరాటం చేస్తుందని తెలిపారు . కెసిఆర్ కు బీజేపీ భయం పట్టుకుందని, అందుకే అనునిత్యం బీజేపీపై అనుచిత వ్యాఖ్యలు ,అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ బీజేపీ మతతత్వ పార్టీ అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. భయంకర హిందువుని చెప్పుకునే కెసిఆర్ హిందువుల పట్ల వివక్ష చూపుతూ ఇతర వర్గాల పట్ల ఎనలేని ప్రేమ చూపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. భద్రాచల శ్రీరాముడికి పట్టువస్త్రాలు స్వయంగా వెళ్లి ఇచ్చే ముఖం లేనోడు., బైంసా అల్లర్లు, వరంగల్ లో పూజారిని చంపితే మాట్లాడ నోళ్ళు, ఇతర మతస్తులు హిందువులపై దాడులకు పాల్పడితే చర్యలు తీసుకొని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏం అంటారు..? ఒక వర్గానికి కొమ్ము కాస్తూ ఒక వర్గాన్ని ఇబ్బందులు పెట్టే ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవహారాలను ఏం రాజకీయాలంటారని ఆయన ప్రశ్నించారు. పాతబస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయలేని దద్దమ్మ కేసీఆర్ ప్రభుత్వానికి మత రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఇతర మతస్తుల పండుగల కుతోఫాలు?.. విందులు...?అదే.... హిందూ పండుగలపై వివక్ష చూపుతూ హనుమాన్ అయ్యప్ప మాల వేసుకున్నోలకు అరటిపండు కూడా ఇయ్యనిది కెసిఆర్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు . తెలంగాణ లో కెసిఆర్ చేసింది శాసనంగా మారిందని , అందుకే అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మళ్లీ రాయాలి, మార్చాలి అనీ మూర?ంగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. చట్టాలను చుట్టాలుగా మార్చుకుని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో రాజ్యమేలుతుం దన్నారు . ఎంఐఎంమిత్ర పక్ష నాయకుడిని కాపాడుకోవడం కోసం కెసిఆర్ అధికార యంత్రాంగాన్ని నిద్రపుచ్చారని,15 నిమిషాల సమయం ఇచ్చి పోలీస్ లు పక్కకు తప్పుకుంటే 100 కోట్ల హిందువులను ఊచకోత కోస్తా అన్న అక్బరుద్దీన్ ఒవైసీ మీద కేసును కొట్టి వేసేలా చేశార నీ, ఇది ఎలాంటి రాజకీయమో ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ మత రాజకీయాలు కష్టంగా అవలంబిస్తున్న టిఆర్ఎస్ బీజేపీపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శాంతియుతంగా ఉన్నా తెలంగాణ ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పక్క రాష్ట్రం లో హిజాబ్ వివాదం జరిగితే ఒంటికాలి మీద లేస్తారని ,శ్రీరామ నవమి శోభాయాత్ర లో రాళ్ళు రువ్విన ఆకతాయిల మీద అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే మూతి కాలిన పిల్లిలా సన్నాయి నొక్కులు నొక్కుతూ సెక్యులరిజం మొత్తం ప్రమాదం లో పడిందని కెసిఆర్ ,కేటీఆర్ నీతి కథలు చెబుతు రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కళ్ళుమూసుకుని పిల్లి పాలు తగినట్టు హిందువుల మనోభావాలతో కెసిఆర్ ఆడే ఆటకు కరీంనగర్ లో హిందువులను బొందుగాల్లు అంటే ఏ విధంగా సమాధానం చెప్పారో అలాగే టిఆర్ఎస్ మత రాజకీయాలకు , రెచ్చగొట్టే విధానాలకు గట్టి జవాబు ఇవ్వడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రూ. 27 లక్షల కోట్ల లెక్క చెప్పండి: రణ్‌దీప్ సుర్జేవాలా

(మొదటి పేజీ తరువాయి)
సుర్జేవాలా సూచించారు. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ఎందుకు దాస్తున్నారని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రశ్నించారు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ఆయన ఎందుకు ప్రస్తావించలేదని అన్నారు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించని కేంద్రం ఇప్పుడు వ్యాట్ తగ్గించాలని ఎందుకు అడుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోడీ తొలుత ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి ఆ తర్వాత రాష్ట్రాలను వ్యాట్ తగ్గించాలని చెప్పాలని అన్నారు.

## మీరు సెస్ తగ్గించండి :కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రానికి కేవలం 29.6శాతం వాటా మాత్రమే దక్కుతోందని చెప్పారు. కేంద్రం సెస్ రద్దు చేస్తే దేశవ్యాప్తంగా వన్ నేషన్ వన్ ప్రైస్ అమలు చేయొచ్చని, అప్పుడు లీటర్ పెట్రోల్ రూ.70, డీజిల్ రూ.60కు దిగి వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగలేదు..

(మొదటి పేజీ తరువాయి)
కరోనా కేసులు దాదాపు 3 వేలకు చేరుతున్న నేపథ్యంలో ప్రధాని వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. కరోనా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, వ్యాక్సి నేషన్ అంశాలపై చర్చించారు. ఫోర్త్ వేవ్ వస్తే తీసుకోవాల్సిన చర్యలు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు, మందులు తరతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రేషన్ కార్డుల ఏరివేతపై సుప్రీం కోర్టు ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)
అయితే అదే సమయంలో బోగస్ రేషన్ కార్డుల పేరుతో సుమారు 19 లక్షల కార్డులను తొలగించింది. ఒకే కుటుంబంలో తెలుపు, గులాబీ కార్డులు కలిగివారిని గుర్తించి తీసివేసింది. చనిపోయిన వారి పేరుతో ఉన్న కార్డులతో పాటు ఇతర రాష్ట్రాల్లో కార్డులు కలిగి ఉన్నవారిని గుర్తించి ఆ కార్డులను కూడా తొలగించింది. దీంతో అర్హులైన తమ కార్డులను తొలగించిందని పలువురు ఆరోపించారు. ఈ మేరకు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిల్‌పై విచారణ చేపట్టిన కోర్టు.. 2016లో కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మళ్లీ క్షేత్ర స్థాయి పరిశీలన జరపాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఆ 8 రాష్ట్రాలు పెట్రోలుపై వ్యాట్ తగ్గించాలి : మోదీ

(మొదటి పేజీ తరువాయి)
ఇటువంటి పరిస్థితిలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్యతత్వం, సమన్వయ స్ఫూర్తి మరింత పెరగడం అత్యవసరమని చెప్పారు. గత ఏడాది నవంబరులో కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్‌లపై ఎక్సయిజ్ సుంకాన్ని తగ్గించిందని, ప్రజలపై భారం తగ్గాలనే లక్ష్యంతో ఈ చర్య తీసుకుందని చెప్పారు. పన్నులను తగ్గించడం ద్వారా ఈ ప్రయోజనాన్ని ప్రజలకు బదిలీ చేయాలని రాష్ట్రాలను కోరిందని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాలు తమ పన్నులను తగ్గించుకున్నాయని, కానీ కొన్ని రాష్ట్రాలు ఈ ప్రయోజనాన్ని ప్రజలకు అందజేయలేదని చెప్పారు. దీనివల్ల ఈ రాష్ట్రాల్లో పెట్రోలు, డీజిల్ ధరలు అత్యధికంగా కొనసాగుతున్నాయన్నారు. ఓ విధంగా చెప్పాలంటే, ఇది ఆయా రాష్ట్రాల ప్రజలకు అన్యాయం జరగడం మాత్రమే కాకుండా, దీని ప్రభావం వాటి పొరుగు రాష్ట్రాలపై కూడా పడిందన్నారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, జార?ండ్, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఏదో కారణం చేత కేంద్ర ప్రభుత్వం చెప్పిన మాటను వినలేదని, ఫలితంగా ఆ రాష్ట్రాల ప్రజలు ఇబ్బందులకు గురికావడం కొనసాగుతోందని తెలిపారు. "నవంబరులో మీరు చేసి ఉండవలసినదానిని, వ్యాట్‌ను తగ్గించడం ద్వారా ప్రజలకు ప్రయోజనాన్ని అందజేయాలని కోరుతున్నాను" అన్నారు. గత ఏడాది నవంబరులో కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోలుపై ఎక్సయిజ్ సుంకాన్ని రూ.5, లీటరు డీజిల్‌పై ఎక్సయిజ్ సుంకాన్ని రూ.10 చొప్పున తగ్గించిన సంగతి తెలిసిందే.

# నెల రోజుల్లో కాలిపోయిన 30 బండ్లు

ముంబై, ఏప్రిల్ 27, :రెంట్ బండ్లలోని బ్యాటరీలు బాంబుల లెక్క పేలిపోతున్నాయి. దీంతో మంటలు చెలరేగి బండ్లు కాలిపోతున్నాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా మన రాష్ట్రంలోనూ ఇటీవల ఇలాంటి ఘటనలు జరిగాయి. రెండ్రోజుల కింద నిజామాబాద్ జిల్లాలో ఓ వ్యక్తి తన ఎలక్ట్రిక్ బైక్ కు చార్జింగ్ పెట్టి నిద్రపోగా, అర్ధరాత్రి టైమ్ లో బ్యాటరీ పేలిపోయి చనిపోయాడు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. తాజాగా విజయవాడలోనూ ఓ వ్యక్తి కొత్తగా బండి కొని రాత్రి చార్జింగ్ పెట్టి పడుకోగా, తెల్లవారుజామున బ్యాటరీ పేలడంతో మృతి చెందాడు. అతని భార్య, ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా, గత నెల రోజుల్లో దేశ వ్యాప్తంగా 30 దాకా ఎలక్ట్రిక్ వెహికల్స్ కాలిపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈవీల కంపెనీలు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోపాలున్న బండ్లను వెనక్కి రప్పించాలని సూచించారు. ఈవీల ప్రమాదాలపై నిపుణుల కమిటీ విచారణ జరుపుతుందని చెప్పారు. సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ల్యాప్‌టాప్స్ వంటి వాటిల్లో ఉపయోగించే లిథియం అయాన్ బ్యాటరీలనే కరెంట్ బండ్లలోనూ వాడతారు. అయితే బండ్లలోని బ్యాటరీలు కాలిపోవడానికి నిపుణులు వివిధ కారణాలు చెబుతున్నారు. బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టం(బీఎంఎస్)లో లోపాలు ఒక కారణమంటున్నారు. బ్యాటరీ ప్యాక్‌లోని ప్రతి సెల్ టెంపరేచర్‌ను మానిటర్ చేసే బీఎంఎస్ వ్యవస్థ, బ్యాటరీ టెంపరేచర్ ను ఆపరేట్ చేసేందుకు ప్రత్యేక కూలింగ్ సిస్టం ఉండాలి. అయితే వీటి ఖరీదు ఎక్కువ కావడంతో చాలా కంపెనీలు ఈ టెక్నాలజీపై దృష్టి పెట్టడం లేదు. తక్కువ ధరకే వాహనం అందించాలనే పోటీతో నాణ్యత విషయంలో రాజీ పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఉష్ణోగ్రత 50 డిగ్రీల కంటే పెరిగితే లిథియం అయాన్ బ్యాటరీలు తట్టుకోలేవు. మన దగ్గర ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీలు ఉంటాయి. కానీ చార్జింగ్ పెట్టినప్పుడు, ఎండలో వాహనం ఎక్కువ సేపు నిలిపినప్పుడు... టెంపరేచర్ 50 డిగ్రీలు దాటి బ్యాటరీలు పేలిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారు. బండ్ల తయారీలో లోపాలు, వాటి వాడుకపై వాహనదారులకు అవగాహన కల్పించకపోవడం, షార్ట్ సర్క్యూట్ తదితర కూడా ప్రమాదాలకు కారణమంటున్నారు. బ్యాటరీలు పేలకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒరిజినల్ చార్జర్ ఉపయోగించాలని, పదేపదే చార్జింగ్ పెట్టొద్దని, ఈవీలు హీట్ కాకుండా చూసుకోవాలని, ఎక్కువ సేపు ఎండలో ఉంచొద్దని, బ్యాటరీ డ్యామేజీ లేదా లీకేజీలను గుర్తించాలని, రాత్రి వేళల్లో చార్జింగ్ పెట్టి వదిలేయొద్దని, పరిమితికి మించి చార్జ్ చేయొద్దని సూచిస్తున్నారు. పెట్రో రేట్లు పెరగడం, కరెంట్ బండ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు ఇస్తుండడంతో ఈవీలకు డిమాండ్ పెరిగింది. దీంతో వీటి అమ్మకాలు ఊపందుకున్నాయి. మన రాష్ట్రంలో 2021?-22 ఆర్థిక సంవత్సరంలో 6 వేలకు పైగా వాహనాలు రిజిస్టర్ అయ్యాయని, వాటిలో 70 శాతానికి పైగా టూవీలర్లు ఉన్నాయని రవాణా శాఖ లెక్కలు చెబుతున్నాయి.

## కార్పొరేటర్ బట్ట పోతుల లాలితారాణి ఆధ్వర్యంలో ఘనంగా 21వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



పాలేరు ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం రోడ్ దానవాయిగూడెం 59 వ డివిజన్ బుధవారం కార్పొరేటర్ శ్రీ మతి బట్ట పోతుల లలితా రాణి, మరియు డివిజన్ అధ్యక్షులు నల్లూరి మధు బాబు కార్యదర్శి గంగి సర్వ కొండలు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బాగం గా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ లలితారాణి, పార్టీ కార్యకర్తలుకు నాయకులకు డివిజన్ ప్రజనికానికి 21 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు తెలంగాణ పార్టీ జెండా ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించాక అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని ఎంతో అభివృద్ధి చెందుతున్నదని... కే సీ ఆర్ గారి దిశ,నిర్దేశాలతో మన తెలంగాణ బంగారు తెలంగాణ గా రూపుదిద్దుకుందని కొనియాడారు.

## మంత్రి దయాకర్ రావును కలిసిన సర్పంచ్ సంధ్యారాణి



తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రికి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడలో సిపిఎం కార్యాలయం ఎదురు బజార్ నుండి నారాయణపురం వరకు సిసిరోడ్డుకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం మంత్రికి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నాయకులు పొట్టేటి జనార్ధన్ రెడ్డి, గొడుగునూరి శ్రీనివాస రెడ్డి, రెడ్డెం కృష్ణారెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన మండల కో ఆప్షన్ సభ్యులు ఈసూబ్..



తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యను తల్లాడ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్ సన్మానించారు. మంగళవారం రాత్రి తల్లాడలో రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఈసూబ్ మతపెద్దల తో కలిసి శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి ముస్లింల పీర్ల చావిడికి 3 లక్షలు, స్మశానవాటికకు, ప్రహరీ గోడకు 10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే సండ్రకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డేమ్ వీరమోహన్ రెడ్డి, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు శీలం కోటారెడ్డి, భద్ర రాజ్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు జి వి ఆర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నాయి

(మొదటి పేజీ తరువాయి)

చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలపై డీపీఆర్‌పై చర్చించామని, ఏపీకి చెందిన వెంకటనగరం పంప్‌హౌస్ డీపీఆర్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు డీపీఆర్‌పై చర్చ జరిగిందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అన్ని అనుమతులున్నాయని, ఇవాల్టి సమావేశంలో ఏపీ నుంచి అభ్యరంతరం పెట్టారని పేర్కొన్నారు. ఏపీ అభ్యంతరాలను జీఆర్ఎంబీ చైర్మన్ తిరస్కరించారని, గెజిట్ నోటిఫికేషన్‌ను అభ్యయనం చేసి నివేదిక ఇస్తారన్నారు. గోదావరి నీటిని ఏపీ పట్టిసీమ ద్వారా కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తోందని, గోదావరి జలాల్లో తెలంగాణకు 45 టీఎంసీల వాటా రావాలన్నారు. సీలేరు ప్రాజెక్టులో తెలంగాణ వాటాపై సైతం చర్చించినట్లు వివరించారు.

# మే 6వ తేదీన వరంగల్‌లో రైతు సంఘర్షణ సభను జయప్రదం చేయాలి

### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజృంభిస్తుంది: మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



వరంగల్ : మే 6న వరంగల్ లో నిర్వహించే రైతు సంఘర్షణ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యాచారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్గాంధీ పాల్గొనే ఈ సభకు యాచారం మండలం నుంచి ఆధిక జన సమీకరణ చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు కష్టించి పనిచేస్తే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి 100 మంది సభకు తరలి రావాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ధళితులకు ఇచ్చిన భూములను ఎమ్మెల్యే లాగేసుకుంటున్నా రని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉన్నప్పుడు డ్వాక్రా సంఘాల మహిళలకు వందకోట్ల రుణాలు ఇప్పించానని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, ఎమ్మె ల్యే డ్వాక్రా సంఘాలను పట్టించుకునే పరిస్థితి లేదన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పారు. ధరణితో రైతుల ను కేసిఆర్ సమస్యల పాలు చేశారని అన్నారు. రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచర్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహకార సంఘం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, యాచారం మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల సుధాకర్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, అరవింద్ నాయక్, పాండురంగారెడ్డి, చీర వెంకటేష్,గంగారం వెంకట్ రెడ్డి, ముచ్చర్ల సంపత్, శ్రీశైలం సీనియర్ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సమితి 21 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బెల్లంపల్లి పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మెయిన్ బజార్ లో ఉన్న టీబీజీకేఎస్ కార్యాలయంలో, నాయకులు గెల్లి రాజలింగు, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి రేవెల్లి విజయ్ కుమార్, వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి, కౌన్సిలర్లు ఎస్కే ఆఫ్సర్, కొమ్ముల సురేష్, కే, చంద్రశేఖర్, రాము నాయక్, నీలి కృష్ణ, తెరాస నాయకులు శివ, నరసయ్య, సిరి శెట్టి సత్యనారాయణ, చిట్యాల మధు, ఎలిగేటి శ్రీనివాస్, తడుక రవి, కుంభాల రాజేష్, శ్రీనివాస్, జెట్టి మురహరి రావు, భీమశంకర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఒకటో వార్డు మదునన్న నగర్ లో వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత బాణేష్, జెండా ఆవిష్కరించగా, పార్టీ కార్యకర్తలు బానెష్, ఒద్ది సంజీవ్, పల్లె లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు, 15 వార్డులో గోగర్ల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు, 16వ వార్డు లో కౌన్సిలర్ ఎలిగేటి సుజాత శ్రీనివాసు, జెండాను ఆవిష్కరించారు, 26 వ వార్డు అశోక్ నగర్ లో వార్డ్ కౌన్సిలర్ పోతురాజుల లీలా మంగళ మూర్తి, జెండాను ఆవిష్కరించగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింగం, మాజీ కౌన్సిలర్ భూ పెల్లి రాజేశ్వర్, పార్టీ అధ్యక్షులు ఎండి సలీం, నాయకులు మంగ మూర్తి, అంజాద్, షకీల్, మహమ్మద్ గౌస్, కృష్ణ, గోపి, తదితరులు పాల్గొన్నారు. బట్వాన్ పల్లెలో ఎంపీపీ గోమాస శ్రీనివాస్, ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు, పార్టీ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోర్లకుంట అశోక్, రామ్టెంకి తిరుపతి, చదువుల వెంకట రమణ, వినోద్ కుమార్, రత్నం సోమయ్య, దుర్గం ప్రసాద్, దుర్గం జై రామ్, బోయినపల్లి వినోద్, తదితరులు పాల్గొన్నారు,తాండూర్ మండలం లోని మాదారం టౌన్షిప్ లో, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు రషీద్, ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సుభాష్, సతీష్, రాజమణి, హమీద్, శ్రీనివాస్, ఎర్రయ్య, యూనియన్ నాయకులు, రామారావు, సంపత్, చంద్రయ్య, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. గోలేటి టౌన్షిప్ లో ఏరియా టీబీజీకేఎస్ కార్యాలయం ముందు ఉపాధ్యక్షుడు ఎం, శ్రీనివాస రావు, జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా మునగనూరు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి :తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరు గ్రామం 15వ వార్డు లో తెలంగాణ రాష్ట్ర సమితి 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 15%ష్ట్ర% వార్డు తెరాస పార్టీ అధ్యక్షుడు దోమలపల్లి శివ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ముందుగా నిలిచిందని రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు రైతుబంధు దళిత బందు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధాప్య పింఛన్లు అనేక సంక్షేమ పథకాలు తోటి అభివృద్ధి దిశలో తెలంగాణ ముందుకు వెళుతుందని అని అన్నారు, మాజీ ,రమేష్,సంతోష్,అశోక్, రామచంద్రారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో జెండా ఆవిష్కరణ లో పాల్గొనడం జరిగింది.ఎంపీటీసీ నక్క రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నక్క శ్రీనివాస్ గౌడ్, హరినాయక్, నర్సింగ్ రావు,సాధు శ్రీను,మహేందర్,రాజేష్ గౌడ్, నరసింహ,యాదగిరి గౌడ్,నజీర్,భీమ్ రెడ్డి,నవీన్ గౌడ్,వెంకటకృష్ణ,నాగరాజు ప్రశాంత్,కర్ణాకర్,అశోక్,యాదగిరి శివ మధు ప్రకాష్ సిద్ధిరాములు గురు నాథ్ సింగ్ లక్ష్మ చారి,నాగ చారి,రామాచారి,శ్రీనివాస్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు .

## మైనార్టీ హాస్టల్లో తెరాస మైనారిటీ నాయకుల ఇఫ్తార్ విందు



బెల్లంపల్లి ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి: రంజాన్ పండుగను పురస్కరించుకుని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం బుధవారం నాడు పట్టణం లోని మైనార్టీ హాస్టల్లో, బెల్లంపల్లి తెరాస మైనారిటీ నాయకులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, వాజిద్, సాజిద్, 2 వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ కె, అఫ్సర్, బెల్లంపల్లి మైనారిటీ ప్రెసిడెంట్ ఏజాస్, టిఆర్ఎస్ వి, నియోజకవర్గ అధ్యక్షులు, అన్వార్,మైనారిటీ ప్రధాన కార్యదర్శి, కలిమ్, ఉపాధ్యక్షులు అలీ, కార్యదర్శి, మునీర్,బెల్లంపల్లి మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు ఖలీల్, ఎం ఐ ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఇమ్రోజ్, నాయకులు జాకిర్, తెరాస నాయకులు,వాజిద్,ఉల్ఫత్,సలీమ్,సజ్జు, చోటు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుకలను అందించిన వార్డ్ కౌన్సిలర్



బెల్లంపల్లి ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి:రంజాన్ పండుగను పురస్కరించుకుని బెల్లంపల్లి మున్సిపాలిటీ 28 వ వార్డ్ కౌన్సిలర్ కెంసెట్టి సరితా శ్రీనివాస్ వార్డులోని ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన కానుకలను బుధవారం నాడు నిరుపేద ముస్లిం సోదర,సోదరీమనులకు, ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి గతంలో ఏ ప్రభుత్వం చేయ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని. అన్ని వర్గాలతో పాటు మైనారిటీ వర్గాలకు కూడా పని చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు గద్దెల ధర్మేందర్, యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఆలీ, తెరాస నాయకులు, పరిష రవీస్వర్, యూనుస్, రాహుల్ ,తదితరులు పాల్గొన్నారు ...

## తెరాస పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు



జన్నారం రూరల్, ఏప్రిల్ 27, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆదేశానుసారం. తెరాస మండల ప్రధాన కార్యదర్శి గోట్ల రాజేష్ యాదవ్ జన్నారం మండల కేంద్రంలో ని తెలంగాణ తల్లి విగ్రహమునకు పూలమాల వేసి తెరాస పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు, ముఖ్యాతిధిగా టిఆర్ఎస్ పార్టీ మండల జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుభీమా కొరకు పంచనామా నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు



బోనకల్ ,ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో తాళ్లూరి కాశయ్య ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించారు. తెలంగాణా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బీమా పథకానికి అర్హుడు కావడంతో అతని కుటుంబానికి రైతు బీమా 5 లక్షలు అందించడానికి కాశయ్య సతీమణి నిర్మలా ను బుధవారం రైతు బీమా పంచనామ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు, గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, రైతుభీమా గ్రామ శాఖ కన్వీనర్ ఎస్ కె జానీ,ఏఈఓ తేజా టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తాళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్పూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్పూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్పూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 28, ఏప్రిల్ 2022

## ఉద్యమించారు, ఊతమై నిలిచారు!

ఎన్నోఉత్థానపతనాలు. మరెన్నో గెలుపోటములు. ఇంకెన్నో రాజకీయ ఎత్తుగడలు. రెండు దశాబ్దాల తెరాస ప్రయాణం గమనిస్తే రాజకీయాల్లో తలపండిన వారెవరైనా ఔరా అనాల్సిందే. ప్రత్యేక రాష్ట్రం సాధించే తీరుతానన్న ప్రతిజ్ఞ నుంచి పుట్టిన నాయకత్వం కదా, పోరుబాట నుంచి పోరాడేతత్వం నుంచి పుట్టిన పార్టీ కదా, అధికార సాధన పెద్ద లెక్కేం కాదు. 2001 ఏప్రిల్ 27న అప్పటి ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో డిప్యూటీ స్పీకరుగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సాఫీగా సాగిపోతున్న తన రాజకీయ, వ్యక్తిగత జీవితాలను ఫణంగా పెట్టి, రాజకీయ వైకుంఠపాళిలోని పాములకు భయపడకుండా, చరిత్ర కూడా కంగు తినేంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. దశాబ్దాల నుంచీ రాజకీయ నేతలు, ఆంధ్రా పాలకుల అణచివేతకు గురవుతూ, వారి ఏలుబడిలో బాంచన్ దొరా అంటూ బతుకులు ఈడ్చుకొస్తున్న తెలంగాణ బిడ్డల కోసం జీవితాన్ని ఫణంగా పెట్టాలని తలచారు. 1956లో జరిగిన పెద్దమనుషుల ఒప్పందాన్ని తుంగలో తొక్కుతూ, నీటి కోసం నిధుల కోసం కొలువుల కోసం తెలంగాణ బిడ్డలు యాచించేలా చేస్తున్న ఆంధ్రా పాలకుల దుర్మార్గపు దుష్ట ఆలోచనలను దునుమాడాలని నిర్ణయించారు. తలచిందే తపోబలంగా భావించి, తటపటాయింపులకు తావివ్వక మెత్తని గులాబీ రేకుల్నే కదనరంగంలో కత్తులుగా మార్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో సరికొత్త రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశారు. అప్పటికే తెలంగాణ ప్రజలపక్షాన గొంతు వినిపిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి కేసీఆర్ రాజకీయ రణరంగంలోకి దూకారు. ఆయన బరిలోదిగింది సాదా సీదా రాజకీయ పార్టీలతో, సత్తువలేని నేతలతో కాదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటికే ఎదురులేని చరిష్మాతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ఒకవైపు, ఆ పార్టీని మట్టికరిపించి ఎలాగైనా ముఖ్యమంత్రి పీఠం ఎక్కాలని చూస్తున్న రాయలసీమ నాయకుడు రాజశేఖర్ రెడ్డి మరోవైపు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పొలిటికల్ తెరపైకి ఎంట్రీ ఇచ్చిన కేసీఆర్ అటు తెలుగుదేశం నుంచి, ఇటు రాజశేఖర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ కాంగ్రెస్ నుంచి నాయకులను తనవైపుకు తిప్పుకోవడానికి తనదైన మార్క్ రాజకీయంతో ముందుకు సాగారు. ఆ పార్టీల్లోని నాయకులు తనపై నమ్మకంతో తన దారిలో నడిచేలా చేయడంలో విజయవంతమయ్యారు. తన రాజకీయ అడుగులు తడబడకుండా, తగ్గినట్టు కనిపిస్తూనే తగ్గకుండా, తలలెగరేస్తున్న నేతలకు అనుమానం రాకుండా ఆలోచనలను అమల్లో పెట్టుకుంటూపోయారు కేసీఆర్. అప్పటికే తాము రాజకీయ క్రీడలో తిరుగులేని విజయాధీశులమని భావిస్తున్న వారితో ఢీ అంటే ఢీ అనడాలు కాకుండా ఎక్కడ తగ్గాలో అక్కడ తగ్గి, భవిష్యత్‌లో నెగ్గడానికి కావాల్సిన యుక్తాయుక్తాలకు రూపకల్పన చేశాడు. కేసీఆర్‌ను మచ్చిక చేసుకోవడానికి, ఆయన ఆలోచనలు పసిగట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కేంద్ర కార్మిక, ఉపాధిశాఖ మంత్రిగా నియమించింది. ఢిల్లీ పెద్దలు హస్తం అందించినా, రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి మాత్రం తన విషపు ఆలోచనలతో టీఆర్?ఎస్ పార్టీని లేకుండా చేయడానికి సామ దాన బేధ దండోపాయాలను ప్రయోగిస్తూనే ఉన్నాడు. అతని ఎత్తుగడలను గమనిస్తూనే తానేం చేయాలన్నది ఎక్కడా ఎవరికీ ఎరుకపడకుండా 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నాడు. ఆ ఎన్నికల్లో అనుకున్న ఫలితం సాధించలేకపోయినా కేసీఆర్ మడమ తిప్పలేదు. తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను పూర్తిగా పక్కనపెట్టి, టీడీపీతో కలిసి ముందుకు సాగిన టీఆర్ఎస్ 10అసెంబ్లీ, 2ఎంపీ సీట్లను గెలుచుకుంది. రెండుపార్టీల కూటమి ఓటమి పాలైంది. ఆ ఓటమి నుంచే గెలుపుకి సుగమం ఏర్పడింది. మలి తెలంగాణ ఉద్యమానికి బీజంవేసింది. ఉద్యమ బాటపట్టిన కేసీఆర్ తెలంగాణ యువతను కూడగట్టడంలో, తన వైపుకు తిప్పుకోవడంలో విజయవంతమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ వేడిని రగిల్చారు. ఢిల్లీ పెద్దలకు సెగ తగిలేలా చేశారు. తెలంగాణ బిడ్డల ఆగ్రహావేశాలకు తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఇవ్వడానికి సుముఖతను వ్యక్తం చేసింది. ఆనాటి ఢిల్లీ పీఠం అంగీకారం కేసీఆర్ సాధించిన మహోన్నత విజయమనే చెప్పాలి. కేసీఆర్ ఉద్యమ పంథాలో అనుసరించిన పోరాట వ్యూహాల ఫలితంతో ఎట్టకేలకు, 2014లో తెలంగాణ ఆవిర్భవించింది. అది మొదలు తెలంగాణ రాష్ట్ర సమితి ప్రతి అడుగు, తెలంగాణ ప్రజల జీవితాల ఉద్ధరణే లక్ష్యంగా సాగింది. చరిత్ర నుంచి ప్రభావితం అయ్యే వారిలో ఒకడిగా కాకుండా తానే చరిత్రను ప్రభావితం చేసే నేతగా కేసీఆర్ నిలిచారు. టీఆర్ఎస్ గురించి చెప్పుకోవడం కేసీఆర్ గురించి మాట్లాడుకోవడమే అనేంతలా పనిచేశారు.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో 119 అసెంబ్లీ స్థానాలకు గాను గులాబీదళం 63 స్థానాల్లో జయభేరి మోగించింది. దేశ రాజకీయ యవనికపై తెరాస అనే కొత్త పార్టీ ప్రస్థానాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన కేసీఆర్ ఉద్యమబాటలో తన బిడ్డలకు, తనను ఇంత వాళ్లను చేసిన తెలంగాణ ప్రజలకు నిత్యం మంచే చేయాలన్న గొప్ప ఆశయంతో ముందుకు సాగారు. ఆయన అందించిన సువర్ణ పాలనే 2018 ఎన్నికల్లో తిరిగి తెలంగాణ ప్రజలు మరోసారి టీఆర్ఎస్?కు పట్టం కట్టేలా చేసింది. అణగారిన వర్గాలకు అండగా నిలవడమనే విధానపరమైన పాలనను ఎంచుకున్న కేసీఆర్ ప్రభుత్వం ఆ దిశగా తెలంగాణ ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరిస్తూనే, వారి ఊహలకు అందని విధంగా ముందుకు సాగుతోంది. దానిఫలితమే తెలంగాణలో అమలవుతున్న అనేక గొప్ప పథకాలు. ఆరోపణలు లేని రాజకీయాలు, ఆశలు లేని రాజకీయ నాయకులను చూడని వ్యవస్థలో నిజాయితీగా, నిబద్ధతగా ప్రజల కోసం పనిచేస్తున్న కేసీఆర్ ఓ మేరునగధీరుడు. వేలాది సాధారణ కార్యకర్తలను ప్రజా నాయకులుగా తీర్చిదిద్దిన రాజకీయ గురువు. మహా రాజకీయ నాయకులను సైతం సామాన్య కార్యకర్తలతో మట్టి కరిపించిన రాజకీయ దళపతి. ఇన్ని ఉన్నా ప్రజల దగ్గరికి వచ్చేసరికి పసిపాపలా మారిపోయి, వాళ్ల సంతోషంలో తన చిరునవ్వును వెతుక్కునే మహానుభావుడు. 'దేశం మొత్తంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న అగ్రగామి రాష్ట్రం తెలంగాణ. అందుకే మన రాష్ట్రం అత్యంత విజయవంతమైన స్టార్టప్' అన్న మంత్రి కేటిఆర్ మాటలు అక్షర సత్యం. ఇటు పథకాల ఒరవడి, అటు కేసీఆర్ రాజకీయ ఆలోచనలసుడిలో తెలంగాణలోని ఇతర రాజకీయ పక్షాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఉద్యమంతో మొదలైన తెరాస ప్రస్థానం తెలంగాణ ప్రజలను ఉద్ధరించే దిశగా వడివడిగా సాగుతోంది.

# కాంగ్రెస్... కిం కర్తవ్యం?

కొద్దిరోజుల క్రితం నుంచీ దేశంలో ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ వార్తల్లో ఉంటున్నది. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఇతర సీనియర్ నేతలతో మంతనాలు జరపడం ఆ పార్టీ పట్ల జనం ఆసక్తిని ఏర్పర్చింది. ప్రశాంత్ కిషోర్ ఆ పార్టీలో చేరతాడని, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా ఆ పార్టీ విజయావకాశాలు మెరుగుపడతాయన్న చర్చ సాగింది. కొన్ని వైఫల్యాలు ఉన్నప్పటికీ ప్రశాంత్ కిషోర్ మూలంగా రాజకీయ పార్టీలు ప్రయోజనం పొందిన దాఖలాలు ఉన్నందువల్లే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ మెరుగుపడుతుందనే ఆశ ఆ పార్టీ వాదుల్లో తొణికిసలాడింది. చివరకు ప్రశాంత్ కిషోర్ అనుకున్న హోదాను కల్పించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ససేమిరా అనడంతో ఆయన ఆ పార్టీలో చేరేందుకు నిరాకరించారు. అసలు వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, ఆమె తనయుడు రాహుల్ గాంధీ, తనయ ప్రియాంకాగాంధీతో సహా హేమాహేమీలందరూ పది రోజుల పాటు ప్రశాంత్ కిషోర్ చెప్పే మాటల్ని ఆసక్తిగా వినడమే ఆ పార్టీ దుస్థితిని తెలియజేస్తుంది. సీనియర్ నేతలతో పాటు ముఖ్యమంత్రుల్ని కూడా సోనియా పిలిపించి ప్రశాంత్ కిషోర్ చెప్పింది వినమని చెప్పారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో పరాజయం చెందిన తర్వాత, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకమైన తర్వాత దిక్కుతోచని స్థితిలో పార్టీ నేతలు ఆయన మాటలు వినేందుకు ముందుకు వచ్చారు. తలలు పండిన నేతలు సైతం 45 సంవత్సరాల యువకుడి ప్రజంటేషన్ చూసి తలలూపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అతడు చెప్పినవేవీ వారికి తెలియనివి కావు. పార్టీ అధిష్ఠానం ప్రజలతోనూ, కార్యకర్తలతోనూ సంబంధాలు కోల్పోయిందని, దేశంలో దాదాపు 200 సీట్లలో కాంగ్రెస్ పోటీ చేసి కూడా ప్రయోజనం లేదని ఆయన చెప్పారు. తనను పార్టీలో చేర్చుకుని పార్టీని బలోపేతం చేసే స్వేచ్ఛ ఇస్తే, నేతలు తన మాటలు వినేలా చేస్తే పార్టీని ఎన్నికల బరిలో బలంగా నిలుపుతానని ఆయన మాట ఇచ్చారు. ప్రశాంత్ కిషోర్ అలా చేయగలరా లేదా అన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న. తన సంస్థ ఐపాక్‌తో సంబంధాలు తెంచుకుంటానని, ఆ సంస్థ టీఆర్ఎస్ వంటి ఇతర పార్టీలతో కలిసి పనిచేస్తుందని ఆయన అన్నారు. సంస్థ లేకుండా ప్రశాంత్ కిషోర్ ఎవరి సాయంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయగలరు? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పనిచేయించడం ఆయనకు సాధ్యమవుతుందా? ఉన్నట్లుండి బయటనుంచి ఒక వ్యక్తి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరి మొత్తం తానే నడిపిస్తానంటే, మిగతా నేతలు ఎక్కడికి వెళ్లాలి? ప్రశాంత్ కిషోర్ రాజకీయ నాయకుడు కాదు. మోదీలాగా అనర్గళంగా ఉపన్యాసాలు ఇచ్చే నేతా కాదు. పార్టీలో అధికారాలు అనుభవిస్తూ కేవలం వ్యూహరచనల ద్వారానే ఎన్నికల్లో గెలిపించడం సాధ్యమవుతుందా? నాయకత్వం లేకపోవడమే కాంగ్రెస్ లోటు. ఆ లోటు ప్రశాంత్ కిషోర్ పూరించగలరా? నిజానికి కాంగ్రెస్‌కు సరైన సలహాలు ఇచ్చే పని ప్రశాంత్ కిషోర్ పార్టీలో చేరకుండానే చేయవచ్చు. గతంలో నరేంద్రమోదీ, జగన్మోహన్ రెడ్డి, నితీశ్ కుమార్, మమతా బెనర్జీ, ఇప్పుడు కేసిఆర్‌లకు పనిచేసినట్లే కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చే బాధ్యతను నిర్వహించవచ్చు. ఎవరూ ఎవరికి ఉచితంగా సలహాలనివ్వరు. దానికి ఎంతో కొంత బిల్లు ఉండనే ఉంటుంది. ఈ వ్యాపారాన్ని మానుకుని కాంగ్రెస్‌లో చేరేందుకే ఆయన ఎందుకు ప్రాధాన్యత నిచ్చారు? అందులో ఎజెండా ఏమైనా ఉన్నదా? కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నందువల్ల అందులో చేరి ఆ పార్టీని తన నియంత్రణలో ఉంచుకోవడం సాధ్యమవుతుందని భావించారా? లేక ఆయన వెనుక కొన్ని శక్తులు ఆయనను కాంగ్రెస్‌లో చేరమని ప్రోద్బలం చేశాయా? ప్రశాంత్ కిషోర్‌ను చేర్చుకుని తమ అస్తిత్వాన్ని కోల్పోవడం ఇష్టం లేకే పార్టీ నేతలందరూ ఆయనకు పొమ్మనకుండా పొగబెట్టారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు సాధికారిక కమిటీలో చేరి సలహాలు ఇచ్చేందుకు ప్రశాంత్ కిషోర్‌కు అవకాశం ఉన్నది. కాని నలుగురిలో ఒకడుగా ఉండి ప్రాధాన్యత కోల్పోవడం ఆయనకూ ఇష్టం లేదు. బహుశా కన్యాశుల్కంలో గిరీశంలా ఆయన 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అని అనుకుని ఉంటారు!ఇప్పటికే కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బిజెపితో రెండు యుద్ధాలు చేసి ఓడిపోయింది. పోటీ చేసిన ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి ఎన్నికలోనూ పార్టీ దెబ్బతింటూ వస్తోంది. దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉండేది. 2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా ఉనికే కోల్పోయింది. ప్రశాంత్ కిషోర్ వచ్చినా, ఎవరు వచ్చినా ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తల రాతని మార్చగలిగిన శక్తి ఉండదు. కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఈ రాష్ట్రాల్లో గెలిచేందుకు ఏమి చేయాలో ఆ పార్టీ తీవ్రంగా చర్చించవలిసి ఉన్నది. క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉన్నది. ఇవాళ కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆవహింపచేసే ఒక సిద్ధాంతం అవసరం. భారతీయ జనతా పార్టీకి ఎవరు కాదన్నా, ఒక సైద్ధాంతిక భూమిక ఉన్నది. పద్ధతి ప్రకారం అది తన సిద్ధాంతాన్ని జనంలో ఆవహింపచేస్తున్నది. కాంగ్రెస్ వారసత్వాన్నీ, సిద్ధాంతాన్నీ, ఆ పార్టీ నేతలను చరిత్ర పుటల్లోంచి తొలగించి తన సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రవేశపెట్టేందుకు బిజెపి పకడ్బందీగా పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు అయిన దళితులు, ఆదివాసీలను తన వైపుకు తిప్పుకునేందుకు, ఓబీసీలను ఆకర్షించేందుకు బిజెపి పద్ధతి ప్రకారం ప్రయత్నిస్తోంది. ప్రతి రాష్ట్రంలోనూ పలుకుబడిగల వివిధ వర్గాల నేతలు బిజెపిలో చేరేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కానీ, ఆ పార్టీతో కలిసి పనిచేసే శక్తులు కానీ ఒక ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంతాన్ని పటిష్ఠం చేసుకుని దాన్ని జనంలో ఉధృతంగా ప్రవేశపెట్టనంతవరకూ ఆ పార్టీకి ఊపు వచ్చే అవకాశాలు లేవు. ప్రశాంత్ కిషోర్ అనే వ్యక్తి సిద్ధాంత కర్త కాదు. అసలు ఆయనకు ఒక సిద్ధాంతం అంటూ ఉన్నదని కూడా చెప్పలేము. నరేంద్రమోదీకైనా, జగన్మోహన్ రెడ్డికైనా. కేసిఆర్‌కైనా ఆయన అప్పటి రాజకీయ పరిస్థితులను అనుసరించి సలహాలు ఇవ్వగలరేమో కాని వారి భావజాలాన్ని మార్చలేరు. తెలంగాణలో కేసిఆర్‌కు మించిన రాజకీయజ్ఞానం ఆయనకు ఉన్నదని కూడా చెప్పే సాహసం ఎవరూ చేయలేదు. బహుశా తన పథకాలు, విధానాలను జనంలోకి బాగా తీసుకువెళ్లేందుకు, భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో ఒక నెట్‌వర్క్ కోసం ప్రశాంత్ కిషోర్‌ను ఆయన సంప్రదించి ఉంటారు. అసలు ఒక సిద్ధాంతానికి కట్టుబడని వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ చేర్చుకుని ఏం ప్రయోజనం పొందగలదు? బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని రూపొందించి జనంలోకి తీసుకువెళ్లగలిగిన నేతలు ఆ పార్టీకి అవసరం. విచిత్రమేమంటే కాంగ్రెస్ పార్టీ తాను ఏమిచేయాలో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నది. అంబేడ్కర్, మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు వంటి నేతల్ని బిజెపి స్వీకరించి జనంలో వారి గురించి చెబుతున్నా కాంగ్రెస్ పార్టీ నిశ్చేష్టగా చూస్తున్నది. స్వాతంత్ర్య అమృతోత్సవాలను కేంద్రం, బిజెపి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నా, స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తున్నా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదు. పైగా తమ పార్టీయే స్వాతంత్ర్యాన్ని తెచ్చిందని చెప్పుకుంటుంది. తన మార్కు దేశభక్తిని బిజెపి జనంలోకి ప్రవేశపెడుతున్నా, దేశభక్తి గురించి మాట్లాడే సమర్థమైన నేతలు ఎవరూ కాంగ్రెస్‌లో లేరు, వారసత్వ బలహీనతలనుంచీ, వంధిమాగధత్వం నుంచీ, కోటరీల ద్వారా రాజకీయాలు చేసే స్వార్థపర నేతలనుంచీ, ఒకర్నొకరు వెన్నుపొట్లు పొడుచుకునే సంస్కృతి నుంచీ, పైరవీ కారులనుంచీ, దళారులనుంచీ కాంగ్రెస్ తనను తాను వదుల్చుకోలేకపోతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే కాంగ్రెస్ సమకాలీనత్వాన్ని కోల్పోతున్నది. వామపక్ష పార్టీల్లాగా గతంలో జీవిస్తోంది. పూర్తిగా తనను ప్రక్షాళనం చేసుకొని, కాయకల్ప చికిత్స జరిపించుకుని జనంలోకి వెళ్లగలిగే నేతల్ని, కార్యకర్తల్ని తయారు చేసుకున్నప్పుడే కాంగ్రెస్ జీవించగలదు. అప్పుడు ఏ ప్రశాంత్ కిషోర్ అవసరమూ ఆ పార్టీకి ఉండదు.




# శ్రమ విలువ తెలుసు కాబట్టే...

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రమే మారిపోయింది. పేదవాడి అవసరాలను తీర్చడం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. విద్య, వైద్యం ఉచితంగా అందించడం, ఆహార ధాన్యాల ఉత్పత్తికి అనువుగా పెట్టుబడి రాయితీలు ఇవ్వడం, 'రైతు భరోసా' కేంద్రాల ద్వారా నాణ్య మైన విత్తనాలు, ఎరువులు అందించడం, మెట్ట ప్రాంతాలలో ఉచిత బోర్లు వేసే 'జలకళ' కార్య క్రమాలను చేపట్టడంబీ 'అమ్మ ఒడి' పథకాన్ని ప్రారంభించడం, డ్వాక్రా రుణాలు ఇవ్వడంబీ పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకానికి 'చేయూత' అందించడంబీ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతే ఏ సీజన్లో నష్టాన్ని అదే సీజన్లో చెల్లించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం, రోజు వారీ పనులు చేసుకునే వారికి 'ఆసరా' ఇస్తూ నిత్యం పేదవాడి చేతిలో డబ్బు ఉండేలా చూసి ఉత్పత్తి రంగం దెబ్బతినకుండా చూడడం వంటి జగనన్న ప్రభుత్వం చేపట్టిన ఎన్నో పథకాలు పేదలకు, మహిళలకు, మైనారి టీలకు వెన్నుదన్నుగా నిలిచాయి.శ్రమైక జీవులైన వెనుకబడిన 139 కులాల వారిని 58 కార్పొరేషన్ల ద్వారా ఆదుకునే ప్రయత్నం మామూలు విషయం కాదు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 760 మందిని... అంటే ఐదేళ్లలో దాదాపు 2,000 మందికి పైగా ఈ కులాలకు చెందిన వారిని నాయకులుగా తీర్చిదిద్ది రాజకీయంగా ఎదిగే అవకాశం కల్పిస్తున్నారు.శ్రమజీవుల కోసం మరో మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. అదే 35 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇచ్చి, అందరికీ గృహాలు నిర్మించి సొంత ఇంటి కలను నెరవేర్చ పూనుకోవడం. ఇది ఒక విప్లవాత్మకమైన చర్య. అంతేకాకుండా విద్యాలయాలను, వైద్యశాలలను ఆధునికీకరించడం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం పేదవాడికి అందుబాటులో ఉంచారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందడానికి పాలనా



వికేంద్రీకరణకు వీలు కల్పించే మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారు. అన్ని మతాల వారినీ సమానంగా గౌరవించడంలో భాగంగా మసీదులు, మదరసాలు, దేవాలయాలు, చర్చిల... నిర్మాణాలు, పునరుద్ధరణ కార్యక్రమాలకు ప్రభుత్వ సాయం అందించడం, ఆయా ప్రార్థనా మందిరాల్లో పనిచేసే మత పెద్దలుగా లేదా పూజారులుగా ఉన్నవారికి జీతాలు ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించడం జగన్ ప్రభుత్వ చలవే. ఇవన్నీ చూసినప్పుడు పేదవాని శ్రమను గుర్తించిన వాడుగా జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారనిపిస్తుంది. ప్రతిపక్షం ప్రభుత్వ ప్రతిష్ఠను పలుచన చేయడా నికి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా లెక్కచేయకుండా ముందుకు పోతున్నారు జగన్.

## ఘనంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ మరియు 22వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు బొమ్మక్ సుగుణ బాలయ్య, ధొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ లు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కార్పొరేటర్లు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి డివిజన్లలోని రాజశేఖర్ కాలనీ, ఈదయ్య నగర్, వెస్ట్ బాలాజీ హిల్స్, న్యూ హేమ నగర్ తదితర కాలనీలలో టీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు వెల్లంకి శ్రీనివాస్ రావు, పోకల రవీందర్ ముదిరాజ్, కమిటీల సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 27:21వ తెలంగాణ రాష్ట్ర జెండా ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వరెడ్డి జెండాను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులకు తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తేలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, మునీర్, మధుసూదన్ యాదవ్, ప్రమోద్ రావు, సర్పంచ్లు సాయిలు,అమ్జద్ తదితరులుపాల్గొన్నారు.అనంతర%శీ% హైదరాబాద్ లోజరుగున్న టీఆర్ఎస్ పార్టీ ప్లినరీకి బయలుదేరారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 27 ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఆత్మగౌరవాని చాటిన గులాబీ జెండాను ముఖ్యమంత్రి కెసిఆర్ మరియు తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గులాబీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో 1వ నుంచి 24వార్డులలో జెండా ఆవిష్కరణ%శీ% జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చేర్మన్ ఆకుల యాదగిరి గారు కౌన్సిలర్ లు బర్ల మంగ జగదీశ్, నల్లబోలు మమత శ్రీనివాస్ రెడ్డి కసరమోని పద్మ మల్లేష్ యాదవ్ మంద సుధాకర్,యాచారం సుజాత రవీందర్, భర్తకి జగన్, నీళ్ల భానుబాబు గౌడ్, జర్కొని బాలరాజ్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మడుపు వేణుగోపాల్ రావు సీనియర్ నాయకులు బర్ల జగదీశ్, తాళ్ల మహేష్ గౌడ్, కొంద్రు ప్రభు, మరియు భర్తకి రాజు, కిరాణప్ప,సబ్బీర్,రవి, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో వివిధ గ్రామాలలో పోల్కంపల్లి. గ్రామ అధ్యక్షులు గుండ్ల దానయ్య గౌడ్, చెరుకూరు గిరి , చెరుకూరి రవీందర్, కో ఆప్షన్ నెంబర్ ఎండి షరీఫ్, జగదీష్ గౌడ్, రాయపోలు ఎంపీటీసీ గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి, దండుమైలారం నాగంపల్లి తులేకలన్ కప్పాడు వివిధ గ్రామాలలో జండా ఆవిష్కరణ జరిపారు. వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేశారు.

## మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బోనకల్, ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల టిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో జెండాను టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరుల త్యాగాలు ప్రజల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, తెలంగాణ కోసం కెసిఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టారని, ప్రత్యేక తెలంగాణ తో బడుగు బలహీన వర్గాలకు రైతాంగం తోపాటు అన్ని వర్గాల ప్రయోజనం కలిగిందని తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ నలుదిక్కుల భారతదేశం మొత్తం ఆదర్శమైన రాష్ట్రంగా అభివృద్ధివైపు తీసుకెళ్లి నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ సభ్యులు కొనకంచి నాగరాజు, జానకిపురం గ్రామ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, మండల నాయకులు తన్నీరు పుల్లారావు, వెనిగళ్ళ మురళి, ధారగాని నారాయణ ,కొమ్మినేని సత్యనారాయణ, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మం,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు షేక్ నజీర్, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బంధం నాగేశ్వరావు, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు పిల్లల దేవేందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, షేక్ సైదా, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవడం ...దాచుకోవడం టిఆర్ఎస్ నైజం

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమీడి వేణు ప్రసాద్

కరీంనగర్,ఏప్రిల్ 27 ప్రజాపాలన : సిద్ధాంతం విలువలు లేని టీఆర్ఎస్ పార్టీలో ఉండి, ప్రజల సొమ్మును దోచుకొని దాచుకోవడం నైజంగా అలవాటు చేసుకున్నా ఆ పార్టీ నాయకులకు సద్గుణాలు ఉంటాయ..? అందుకే అర్హత లేకున్నా స్థాయిని మించి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ,ఎంపీ బండి సంజయ్ పై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ మండిపడ్డారు.. మంగళవారం కరీంనగర్లోని ప్రెస్ భవన్లో విలేకరులతో ఆయన మాట్లాడారు .బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర తో గత 12 రోజులుగా పాదయాత్ర చేస్తున్నందున బండి సంజయ్ కి వడదెబ్బ తగిలి ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఆ విషయంపై కరీంనగర్లో టిఆర్ఎస్ నాయకులు ప్రజా సంగ్రామ యాత్రపై అనవసర వ్యాఖ్యలు చేశారని, పాదయాత్రకు వస్తున్నా స్పందనను టిఆర్ఎస్ జీర్ణించుకోలేక కట్టు కథలతో ,అవాస్తవాలతో మతిభ్రమించి అజ్ఞానంతో చిల్లరగా మాట్లాడు తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎంపీ బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్ర గురించి కరీంనగర్లో వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ నాయకులు మొండి చంద్ర శేఖర్, ఆర్షమల్లేశం, పిట్టల శ్రీనివాస్ , కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్ వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని, అసలు వీరికి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని , తీవ్రమైన మండు టెండను సైతం లెక్కచేయకుండా గత 12 రోజులుగా నిరాటంకంగా బండి సంజయ్ చేస్తున్న పాదయాత్ర తో వడదెబ్బ తగిలి అనారోగ్య పాలైతే వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించిన ఆయన పాదయాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు . బండి సంజయ్ కుమార్ ప్రతినిత్యం మండుటెండలో పాదయాత్ర చేసి, రాత్రి వేళల్లో తాత్కాలిక గుడారంలో బస చేస్తున్నారని , దీనిపై కూడా టిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి చెందిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనే విషయం టిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకుని మాట్లాడితే మంచిదన్నారు . కేవలం తెలంగాణ రాష్ట్రానికి పరిమితమైన టిఆర్ఎస్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు కూడా లేదన్నారు. టిఆర్ఎస్ పార్టీల చందాలు వసూలు చేయడం , దోచుకోవడం బిజెపిలో ఉండదని, పార్టీ సిద్ధాంతం కోసం, దేశం ,ధర్మం కోసం మాత్రమే బిజెపి పనిచేస్తుందని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీల చిల్లర వసూళ్ల కార్యక్రమం బీజేపీ చరిత్రలో లేదని , ప్రజా సంగ్రామ యాత్రకు సంబంధించి నా వ్యవహారాలను జాతీయ ,రాష్ట్ర పార్టీ చూసుకుంటుందని తెలిపారు .అలాగే ఎంపీ బండి సంజయ్ గత మూడేళ్ల కాలంలో కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని , గతం కంటే భిన్నంగా అభివృద్ధి పనుల కోసం, ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం విద్యార్థిని విద్యార్థులు అవసరాల కోసం తన వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. టిఆర్ఎస్ దళిత బందు పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క దళిత కుటుంబానికి అందించినప్పుడు ఆ పథకం గురించి నాయకులు మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు. ఎంపీ బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత టీఆర్ఎస్ నాయకులకు లేదని, దమ్ముంటే ముందు కరీంనగర్ స్మార్ట్ సిటీ కేంద్ర ప్రభుత్వ నిధుల కు, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు జోడించి పట్టణ అభివృద్ధికి కృషి చేసే విషయం మీద దృష్టి పెడితే మంచిదన్నారు. వేములవాడ కొండగట్టు పుణ్యక్షేత్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డుతుందని, కేంద్ర ప్రభుత్వ ప్రసాద స్కీమ్ లో ఆయా దేవాలయాల అభివృద్ధికి కేంద్ర నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాపన చేయడం లేదని, కనీసం ఆమోదం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు కనీస పరిజ్ఞానం తో మాట్లాడాలని, ఎంపీ బండి సంజయ్ గురించి మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని , లేనిపోని కల్పితాల తో మతిభ్రమించి నట్లు అజ్ఞానం తో మాట్లాడడం అసత్య ప్రకటనలు చేయడం మంచిది కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సోమిడి. వేణుప్రసాద్, జడి బాలరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, కార్పొరేటర్లు కసార్ల ఆనంద్ బండ సుమ– రమణారెడ్డి, పెద్దపల్లి జితేందర్, కచ్చు రవి జానపట్ల స్వామి ఎలుక రాజేష్, ప్రసన్న చాడ ఆనంద్ ప్రణయ్, తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మీయగౌరవ జెండా మన గులాబీ జెండా



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 27: కొడంగల్ మండలం చిన్న నందిగామ గ్రామంలో తెరాస పార్టీ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిం చారు . ఈ కార్యక్రమం లో, సర్పంచ్ సావిత్రి సాయిలు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ సింగల్ విండో డైరెక్టర్ వినోద్ కుమార్, సాయప్ప, రాములు,వీరారెడ్డి, నారాయణ, సిద్ధు, వెంకట్, పెద్ద కృష్ణయ్య గౌడ్,%శ్రీఅఎ% విజయ్ కుమార్,బి, నర్సిములు, శ్రీనివాస్, భీమయ్య, విజ్జప్ప, మాకబూల్,సాబయ్య,డి, అశోక్,చిన్న కృష్ణయ్య గౌడ్ తదితరులు పాలుగోన్నారు

## వాడవాడలా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా పాలన న్యూస్): తెరాస రాష్ట్ర సమితి21 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో తల్లాడలో టి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు జి.వి.ఆర్ జెండా ఆవిష్కరించి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు,టి. ఆర్. ఎస్ జోన్ అధ్యక్షుడు దగ్గుల. శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ గుండ్ల. వెంకటి, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, టి. ఆర్. ఎస్ ఉద్యమ నాయకులు బొడ్డు. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మే 6న వరంగల్ లో రాహుల్ సభకు జనసమీకరణ భారీగా చేయాలి



పాలేరు ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి: గతంలో వరంగల్ వేదిక గానే బిసి గర్జన సభను సోనియా సారధ్యంలో నిర్వహించాము.తరువాత రాష్ట్రంలో 10 ఏళ్ళు అధికారంలో ఉన్నాము. రాహుల్ సభను నిర్వహిస్తామనగానే తెలంగాణ ప్రభుత్వానికి వరి రైతులు గుర్తుకొచ్చి, ధాన్యం కొంటామని ప్రకటించారు..వరంగల్ సభ భారీ గా నిర్వహిస్తున్నాం... కాంగ్రెస్ ప్రభంజనం మళ్ళీ వరంగల్ సభతో మొదలౌతుంది ఋణమాఫీ చేస్తామని మాట మార్చిన కేసిఆర్ మాట తప్పారు. మిర్చి రైతులను బందిపోట్లుగా సంకెళ్ళు వేశారు.రైతు పక్షపాతిగా కాంగ్రెస్ పరిపాలించింది.గత ఎన్నికలలో ఖమ్మంలో 10 కి 9 సీట్లు గెలిచాం... ఇప్పుడు 10కి 10 గెలుస్తాము.ఖమ్మంలో విజయం, తెలంగాణ విజయాన్ని సోనియా రాహుల్ కు కానుకగా ఇస్తాము.నేలకొండపల్లి మీడియా సమావేశంలో జిల్లా పరిశీలకుతెలంగాణ రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నాగేశ్వరరావు, జడ్పిటిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎడ్లపల్లి సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, రూరల్ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకట రెడ్డి, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, మామిడి వెంకన్న, లక్క ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, మంకెన వాసు, బచ్చల కూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల ఆంజని, ఎడవల్లి నాగరాజ

## నాచుపల్లి గ్రామంలో తెరాస జెండా ఆవిష్కరణ



కొడిమ్యాల ,ఏప్రిల్ 27 (ప్రజా పాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత తిరుమలేష్ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ బొడ్ల సతీష్ టిఆర్ఎస్ మండల్ ఉపాధ్యక్షులు రొడ్డ శరత్ జిల్లా నాయకులు గాజుల నరేష్ గౌడ్ డైరెక్టర్ పోచయ్య వార్డ్ సభ్యులు దశరథం దుర్గ ప్రసాద్ ఇరికి మహేష టిఆర్ఎస్ నాయకులు దొంత్రవేణి దేవయ్య రొడ్డ పర్శరాము ,చిర్ర డేవిడ్ రాజు, అంజయ్య, భీమయ్య ,ఉండేటి శంకర్ ,చిర్ర నరేష్ చిర్ర మల్లేశం, కందుల మహేష్ గౌడ్ గుగ్గిళ్ల సాయి గౌడ్ ఆకునూరి మహేష్ మురళి సిరిసిల్ల సురేష్ చెన్నూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెరాస 21వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్..



పాలేరు ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర సమితి 21వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన ప్రతినిధుల ప్లీనరీ సభకు టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కెసిఆర్ గారు ఏర్పాటు చేసిన తెరాస పార్టీ పద్నాలుగు సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి స్వరాష్ట్రం కలను నెరవేర్చిందన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నెలబెట్టారని కొనియాడారు. ఈ 21 ప్లీనరీ సభ తెరాస కార్యకర్తల్లో నూతనుత్తేజం నింపిందని అన్నారు. ఈ ప్లీనరీ సభలో పాలేరు నియోజకవర్గ తెరాస యువజన నాయకులు భుక్యా రఘు నాయక్, జిల్లా హుస్సేన్, సేవ నాయక్, వీరబాబు,పూర్ణ చందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పెద్దాసుపత్రి పెద్దగయ్యేదెన్నడు..?

కరీంనగర్,ఏప్రిల్ 27 ప్రజాపాలన : కరీంనగర్ సివిల్ ఆస్పత్రి లో రోగులకు సేవలు అత్యంత దారుణంగా తయారవడానికి కారణం ప్రజాప్రతినిధులు, ఉన్నతాదికారులేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమయ పాలన లేని డాక్టర్లు, క్రమ శిక్షణ లేని సిబ్బందితో ఆస్పత్రి పనితీరు దయనీయంగా ఉందన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆస్పత్రి సముదాయం, వసతులు కేవలం పైన పటారం లోన లొటారంగానే మారిందన్నారు. ప్రమాదాల బారిన పడిన వారిని ఆస్పత్రి లో చేర్చుకునేందుకు ముందుకు రావడం లేదని, బాధితులు వ్యయప్రయాసలకోర్చి వరంగల్ ఎంజీఎం కు, హైద్రాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి తరలించడం భారం గా మారిందన్నారు. ఆస్పత్రి లో హైద్రాబాద్ తరహా వసతులున్నా ఉపయోగించుకోవడం లేదన్నారు. ఖరీదైన ఎంక్విప్ మెంట్లు కొనుగోలు చేసి మూలన పడేశారని తెలిపారు. ఆయా విభాగాల సీనియర్ డాక్టర్లందరూ ప్రైవేట్ క్లినిక్ లు పెట్టుకుని ఉండగా సివిల్ ఆస్పత్రికి ఎప్పుడు వస్తారో కూడా తెలియదన్నారు. ఔట్ పేషెంట్ విభాగంలో సీనియర్ డాక్టర్లు ఉండక పోగా కేవలం జూనియర్ డాక్టర్లను ఉంచుతుండడంతో సమస్యలకు తావిస్తోందన్నారు. కేవలం ఆస్పత్రిలో నర్సులతోనే కాలం వెళ్లదీస్తున్నారని, డాక్టర్లు పేరుకే ఉన్నారని తెలిపారు. నెలనెలా జీతాలు తీసుకోవడానికి తప్ప రోగులకు సేవ చేయడం లేదని మండిపడ్డారు. ఆస్పత్రిలో సీరియస్ నెస్ పూర్తిగా లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి రోగాల బారిన పడి వస్తే వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు పురమాయించడం సరికాదన్నారు. సిబ్బంది నుంచి డాక్టర్ల వరకు దండుకుంటూనే ఉన్నారని తెలిపారు. సర్కారు దావఖానకు పోయినప్పటికీ తిప్పలు తప్పడం లేదని ఆస్పత్రికి వచ్చిన వారు వాపోతున్నారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి కరీంనగర్ సివిల్ ఆస్పత్రి, మాతా శిశు కేంద్రానికి వస్తుంటే బాధితులను అధ్వాన్నంగా చూస్తున్నారని తెలిపారు. డాక్టర్లు, నర్సులు, సిబ్బంది కేవలం టైంపాస్ కే పనిచేస్తున్నారని చెప్పడానికి బుధవారం జరిగిన సంఘటనే నిదర్శనమన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఇటీవలే బాధ్యతలు తీసుకోగా అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం కరీంనగర్ సివిల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వచ్చిన సమయానికి డాక్టర్లు, సిబ్బంది రాకపోవడాన్ని గమనించారు. వేళకు రాని 12 మంది డాక్టర్లకు వెంటనే మెమోలు జారీ చేశారు. నర్సులు, సిబ్బంది కూడా రాకపోవడంతో సీరియస్ అయ్యారు. బయోమెట్రిక్ విధానం పాటించాలని, వేళకు రాని వారిని తొలగిస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ్యం కూడా అస్తవ్యస్తంగా ఉండడంపై సిబ్బంది పనితీరుపై మండిపడ్డారు. ఓ వ్యక్తి చేయి విరిగినందుకే దాన్ని సీరియస్ కేస్ గా డాక్టర్ రాయడాన్ని తప్పుబట్టారు. మొత్తంగా ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించి వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి స్టాఫ్ తక్కువున్నారా? అదీ కాదు.. వసతులున్నాయా? లేదా? అంటే అదీ కాకుండా కనీస పర్యవేక్షణ లోపం, రోగుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణమన్నారు. కరీంనగర్ లో ఒక రాష్ట్ర మంత్రి, ఒక పార్లమెంట్ సభ్యుడు, జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఆస్పత్రి చైర్మన్ గా జిల్లా జడ్పీ చైర్మన్, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లున్నప్పటికీ పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉందన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని పర్యవేక్షణ కమిటీ వేసి నిఘా ఉంచాలని కోరారు. ఎప్పుడూ రాజకీయాలు కాకుండా ప్రజల ఆరోగ్యాలపై కూడా చిత్తశుద్ధితో ఉండాలన్నారు. వెంటనే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి పెద్దాసుపపత్రిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చిదిద్దాలని కోరారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



వికారాబాద్ బ్యూరో 27 ఏప్రిల్ ప్రజాపాలన : జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వము నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం పరీక్షలు నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. మే 6, నుండి 23 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో 9,350 ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 8,215 ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 17,565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు 32 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేయడం జరిగిందని అయన తెలిపారు. ప్రభుత్వం ఇంటర్ పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక %ూచీవీ% తో పాటు వైద్య సిబ్బంది %ూ=ూ% ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వజేయుటకు మరియు తరలించేందుకు పోలిసు ద్వారా బందొబస్తు కల్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష సమయాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, 144 సెక్షన్ విధించాలన్నారు. తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందకు ప్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షకు ముందు తరువాత విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో బస్సులు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు వుండేలా అధికారులు చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, ఏఎస్పి (డిటీసి) మురళీధర్, డిఎస్పి సత్యనారాయణ, జిల్లా వైద్య అధికారి తుకారం, ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వాహకులు బుచ్చయ్య, రాజా మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ జెండా ఆవిష్కరణ



రాయికల్ , ఏప్రిల్ 27(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మైతాపూర్ గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తెరాస పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్ నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు .ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ ప్రజా ప్రతినిధులు , నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## మండలం పరిధిలోగ్రామంలో టీఆర్ఎస్ పార్టీ 21వ వార్షికోత్సవ వేడుకలు



మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడు దెందుకూరు రాయపట్నం మాటూరు మాటూరు పేట పలు గ్రామాల్లో టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలోతెలంగాణ పార్టీ 21 ఆవిర్భావ వార్షికోత్సవం వేడుకలు మండల పరిధిలో పలు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగినది గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జండా పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు అమిరనేని వెంకటేస్వరరావు, ఉద్దండు, మాదాల శరత్,గుర్రం శివ,గుర్రం భాస్కర్,అల్లు అంకబాబు,కొల్లూరి శ్రీను,కందుకూరి నాగబాబు,పగడిపల్లిరాములు,వెంకటనారాయన ,బ్రమ్మం, కొండూరు నాగరాజు, పలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నందూరి సుశీల మేడిశెట్టి లీలావతి బుచ్చయ్య కృష్ణారెడ్డి పలు గ్రామాల టిఆర్ఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం లోనే ప్రజలు అన్ని వర్గాల రైతు పక్షం దళిత బంధు అనేక రకాల సంక్షేమ ఫలాలు తీసుకొచ్చి ప్రజల్లోకి వెళ్లాయని కెసిఆర్ ప్రభుత్వానికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని తెలంగాణ వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు రైతుకు మేలు జరిగిందని ఇంకా రాబోయే కాలం లో దేశంలోనే మనం ఆదర్శంగా తీసుకుని మన సంక్షేమ ఫలాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తీసుకుంటున్న వారు తెలిపారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ఫారంను ప్రారంభించిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ విహరిక సీ సెక్టార్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో నూతన విద్యుత్ టన్స్ఫుర్మర్ ను స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కొత్త టన్స్ఫుర్మర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహరిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి,కార్యదర్శి రాజు కుమార్నాయక్, సునీల్, చంద్రశేఖర్, రవిందర్ రెడ్డి, రాజేందర్, రామకోటి, సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రావు,శ్యామ్ రెడ్డి,నర్సింహారెడ్డి, రవి నాయక్, మంజుల,శోభ, రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, ఎలక్ట్రిసిటీ ఏ ఈ రవిందర్,లైన్మెన్ వరుణ్ రెడ్డి,జూ లైన్మెన్ సతీష్,కాంట్రాక్టర్ బీరప్ప, జహంగీర్,25వ డివిజన్ కాలనీల పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ 21 సమావేశానికి పలువురు హాజరు



మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో బుధవారం నాడు టిఆర్ఎస్ సమావేశానికి పలువురు హాజరై హైదరాబాద్ హైటెక్స్ లో జరుగుతున్న టిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ లో పాల్గొన్న మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొుండితోక లత జయాకర్ ఎర్రుపాలెంజెడ్పిటిసి కవిత మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు టిఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షులు శ్రీనివాస రావు వెంకటేశ్వరరావు నియోజకవర్గ పరిధిలో మండల అధ్యక్షుడు ఎం పి పి జెడ్ పి టి సి లు టిఆర్ఎస్ జరిగే సమావేశం హైదరాబాద్ తరలి వెళ్లారుతెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు హైదరాబాద్ హైటెక్స్ నందు జరుగుతున్న పార్టీ ప్లీనరీ పార్టీ ప్రతినిధుల సమావేశం లో పార్టీ పంపించిన ఆహ్వానం మేరకు మునిసిపల్ చైర్ పర్సన్ మొుండితోక లత జయాకర్ పాల్గొన్నారు.

## మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### బ్యాంకర్ల గ్రామీణ, జిల్లా మహిళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్



వికారాబాద్ బ్యూరో 27 ఏప్రిల్ ప్రజా పాలన : మహిళలు తమ కాళ్ళమీద నిలబడి స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని బ్యాంకర్ల గ్రామీణ, జిల్లా మహిళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్ అన్నారు. బుధవారం హైదరాబాద్లోని శాంతినగర్ లోని బసవేశ్వర మందిరంలో మహిళలకు ఉచితంగా జర్దోసి మగ్గం కోర్సుల ఉచిత శిక్షణను బ్రెడ్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి సత్తయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా బైరెడ్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మోహన్, ఎస్బిఐ జహిరాబాద్ శాఖ అసిస్టెంట్ మేనేజర్ ఎంఎస్ శివకృష్ణ, పెద్దలు శేఖర్, సురేష్ స్వామి, శిక్షకురాలు నిఖిలల సమక్షంలో ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఇస్తున్న ఉచిత శిక్షణనుక వినియోగించుకోవాలని సూచించారు. తాము ఇప్పటివరకు 18 వేల మందికి వివిధ వృత్తి శిక్షణను ఉచితంగా అందజేశామని వివరించారు. జహీరాబాద్ పట్టణపరిధిలో జర్దోసి మగ్గం కోర్సులలోఉచితంగా శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి ఈ శిక్షణను మీకు అందజేస్తున్నామని స్పష్టం చేశారు.37 రోజుల పాటు శిక్షణ ఉంటుందని అలాగే మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. శిక్షణకు అవసరమైన సామగ్రిని కూడా తామే అందజేస్తామని తెలిపారు. జర్దోసి వర్కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. ఈ వృత్తి చేపట్టినా ఫలితంగా యూనిట్ ఏర్పాటు చేసిన ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ కంటికి చేతికి అధికంగా శ్రమ ఉంటుంది అని చెప్పారు. ఎస్బిఐ జహీరాబాద్ శాఖ అసిస్టెంట్ మేనేజర్ శివకృష్ణ మాట్లాడుతూ మంచి నైపుణ్యం అర్హత కలిగిన వారికి బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. శిక్షణలో 60 మందికి పైగా మహిళలు పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు.

## 12వ వార్డు లో తెరాస పార్టీ జెండా ఆవిష్కరణ



రాయికల్ ,ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) రాయికల్ పట్టణ కేంద్రంలో 12వ వార్డు లో లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడుమోర రామ్మూర్తి మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ .కే .సంజయ్ కుమార్ నేతృత్వంలో రాయికల్ పట్టణం అన్ని రకాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో రాయికల్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, వార్డు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు డాక్టర్ సహకారంతో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు మానవ సేవే మాధవ సేవ అంటూ మధిరలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారి అనాధ ఆశ్రమంలో దాతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్కే ఫౌండేషన్ వారి అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమం ముందు ఎన్నో కార్యక్రమాలు చేయాలని వారికి అండగా ఉంటామని తెలిపారు.కీర్తిశేషులు. జవాజీ.ప్రసూన జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బెల్లంకొండ రంగారావు బెల్లంకొండ వినయ్ ర. అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆర్కె ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతిఆర్కె రామారావు సుదర్శన్ పాల్గొన్నారు.

## మిగిలిపోయిన ఆహారం పేదలకు పంపిణీ



మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధిర లో మక్కెన నాగేశ్వరరావు గారికి ఇంట్లో చిన్న కార్యక్రమంలో మిగిలిపోయిన ఆహారాన్ని సేకరించి పేదలకు నిరాశ్రయులకు అందించడం జరిగింది. గమనిక. మధిర పరిసర ప్రాంతాలలో ఏదైనా ఫంక్షన్ లో ఆహారం మిగిలిపోతే మాకు సంప్రదించండి.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్9963115303 నిస్సి హరిణి వారు తెలపగలరు.

## 3వ డివిజన్లో ఘనంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి):టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొనిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల 3వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ డివిజన్లోని పార్టీ కార్యాలయం వద్ద, శ్రీ సాయి రెసిడెన్సి కాలనీలో మరియు వెంకట సాయి నగర్లో తెరాస పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులుకొత్త విక్రమ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులుమేకల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర సమితి 2వ ఆవిర్భావ దినోత్సవం




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూర్ గ్రామం 15%ష్ట్ర% వార్డ్ లో జెండాను ఎగరవేసిన అనంతరం వివిధ వార్డులలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెరాస పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పెద్దలు, కౌన్సిలర్లు,వివిధ వార్డు అధ్యక్షులు, మహిళలు,వివిధ వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షులు,కాలనీల పెద్దలు,నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ధర్మపురి పయనం

ఉదయం తొమ్మిది అవుతున్నది. ఇంటికి తూర్పున ఉన్న తుమ్మ చెట్టు నీడలు వాకిలి నుండి వెనక్కి జరుగుతూ పోతున్నాయి. సూర్యుడు పైపైకి వస్తున్నాడు. రాములు మామ మా వాకిట్లో పడుగుకు గంజి పెట్టి ఎరుకలి కుంచెతో సరి చేస్తున్నాడు. బేతి ఆనందం లేటయిపాయె అనుకుంటూ బీడీల కంపెనీకి బయలుదేరాడు. ఆయన భార్య కళావతి కూరగాయలు తెచ్చి ఇచ్చిపో అంటున్నా వినిపించుకోలేదు. ఆరోజు తాత గురువారం కావడంతో ఇంటివద్దే ఉన్నాడు. ప్రతి గురువారం జగిత్యాల అంగడి బజార్‌లో అంగడి సాగుతుంది. అందుకని బట్టల అంగడిలో ప్రతి గురువారం బట్టలు పెట్టుకుని కూర్చుంటాడు తాత. బతికెపల్లి, దర్శకుర్తి, కొత్తపల్లి నుండి చేనేతబట్టలు నేయించిన సేట్‌లు జమ్మిగద్దె రోడ్డులోని మెట్ట పెద్దన్న ఆవరణలో చెట్టుకిందికి చేరుతున్నారు. తాత స్నానం చేసి పూజ చేసుకొని అటు వెళ్ళడానికి సిద్ధమవుతున్నాడు.

తమ్ముడు గోపాల్ ఎస్ఎస్‌సి పరీక్షల కోసం పుస్తకాలు ముందేసుకున్నాడు. గోపాల్‌ది పదవ తరగతి ఫస్ట్ బ్యాచ్. ఆ సంవత్సరం పన్నెండవ తరగతి, హెచ్ఎస్‌సి చివరి బ్యాచీలు కాగా పదవ తరగతి ఫస్ట్ బ్యాచి మొదలైంది. పన్నెండవ తరగతికి బదులుగా విద్యా వ్యవస్థ పది + రెండు అని ఎస్ఎస్‌సి ఇంటర్ విద్యావిధానం మా తమ్ముడు గోపాల్‌తో మొదలైంది. అన్ని కొత్త పుస్తకాలు, కొత్త పాఠ్యాంశాలు వడ్లకొండ వెంకటరాములు గోపాల్ క్లాస్‌మేట్స్. వడ్లకొండ వెంకటరాములు తమ్ముడి దగ్గరికి పుస్తకాలు పట్టుకొని కంబైండ్ స్టడీ కోసం వచ్చినట్టున్నాడు.

వాకిట్లో కోళ్లు అటూ, ఇటూ పరిగెడుతున్నాయి. పందిరికి పాకించిన బీర, సొర, చిక్కుడు తీగలనుండి ఆకులు రాలుతున్నాయి. పిచ్చుకలు ఇంటికి ఉన్న పిచ్చుక గూడుల్లో కిచ కిచ మంటున్నాయి. తల్లి పిచ్చుకలు ఆహారం తెచ్చి పిల్లలకు తినిపిస్తున్నట్టున్నాయి.

కస్తూరి గణేశం పాలు తెచ్చి పోశాడు. అమ్మ స్నానం చేసి, పూజ చేసుకుని చాయ్ పెట్టింది. చాయ్ ఎంత పల్చగా ఉన్నా, చాలా రుచికరంగా చేయడం అమ్మ ప్రత్యేకత. నీళ్ళల్లో చాయ్ పత్తా వేసి మరిగిన తర్వాత జాలిలో వంచి చాయ్ పత్తా తీసేసి అప్పుడు అమ్మ వేడి చేసిన పాలను అందులో పోసి మళ్ళీ వేడి చేస్తుంది.

చాయ్ తాగిన తర్వాత అమ్మ నానబెట్టిన బీడీ ఆకు కట్టలు ముందేసుకుని ఆకు కత్తెరిస్తోంది. ఇదే సరైన సమయమని నా ప్రతిపాదన అమ్మ ముందుంచాను.

“అమ్మా! నేను ధర్మపురికి పోత!. అక్కడ ఈవినింగ్ కాలేజి ఉంది. పొద్దుందాక పేపర్ ఏజెన్సీ నడిపిస్త. దాసరి శ్రీరాములు బావ బీడీల కంపెనీలో కూడా పని చేయవచ్చు. ధర్మపురికి పోతనే అమ్మా!” అని అమ్మను అడిగాను.

“ఎందుకురా? నీతోటోళ్ళకు ఉద్యోగాలు వస్తున్నయ్ కదా! నువ్వెందుకురా ధర్మపురికి?” అంటూ వారించింది అమ్మ. అమ్మ ఆలోచనల్లో వాస్తవం ఉంది.

ఏమంటే మిట్టపెల్లి లింబయ్య చిన్నన్నకు అప్పటికే పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వచ్చింది. మా చిన్నప్పటి క్లాస్ టీచర్ ఎనుగంటి రాజమల్లయ్య సార్ కొడుకు, బాల్య స్నేహితుడు నాకు ఒక సంవత్సరం సీనియర్ అయిన బాల గంగాధర్‌కు పోస్టల్‌లో ఇటీవలె ఉద్యోగం వచ్చింది. కొందరికి బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. మరికొందరికి ధరూర్‌లోని పోచంపాడు క్యాంపులో ఉద్యోగాలు వచ్చాయి.

కొక్కుల మారుతి మెట్‌పల్లి పెట్రోల్ పంపులో పనిచేస్తున్నవాడు వెనక్కి వచ్చి ఒక సంవత్సరం జూనియర్లతో డిగ్రీలో చేరాడు. మాకు ఒక సంవత్సరం జూనియర్ అయిన బాల్య స్నేహితుడు నులువాల హనుమాండ్లుతో బ్యాచ్‌మేట్ అయ్యాడు. బండి రాధాకిషన్ మాకన్నా ఒక సంవత్సరం సీనియర్ కావడంవల్ల డిగ్రీ ఫైనల్ ఇయర్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. మారుతితోపాటు ధరూర్‌కి చెందిన ఉమాపతిరావు వంటి ఒకరిద్దరు కూడా ఒక సంవత్సరం ఆలస్యంగా డిగ్రీలో చేరారు.

“లింబన్న తీరు, బాల గంగాధర్ తీరు నీక్కూడా పోస్టాఫీసులో ఉద్యోగం వస్తదంటివి కదరా!” అంది అమ్మ.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా టిఆర్ఎస్ పార్టీ 21 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర ఏప్రిల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలోవార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వాడవాడలా జెండా ఎగురవేసి కార్యక్రమం బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర సమితిపార్టీ 21ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధిర లోని టిఆర్ఎస్ పార్టీ మండల టౌన్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఎగురవేసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ రైతు పక్షాన పోరాడే పార్టీ దేశంలోనే ఏ పార్టీ దళిత బందు తీసుకొచ్చి దళితులకు మేలు చేసే టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల పక్షాన కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలిపారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో వార్డు సభ్యులతో వాడవాడలా జెండా ఆవిష్కరణ చేసి కేసీఆర్ ప్రభుత్వానికి మేము అండగా ఉన్నామని నేనెప్పుడూ ప్రజల పక్షాన పోరాడే పార్టీ అని వారు తెలిపారు అదేవిధంగా వార్డు కౌన్సిలర్ అనిత కృష్ణ ప్రసాద్ అప్పారావు మాధవి మాధురి కళ్యాణి కిరణ్ లక్ష్మి ఓంకార్ విద్యా లత వెంకట్ రెడ్డి కపిలవాయిజగన్ మోహన్ రావు రాఘవ లక్ష్మి రమేష్ జీవీ రెడ్డి వెంకటేశ్వరరావు చావా వేణు వంకాయలపాటి నాగేశ్వరావు నరేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి నాగరాణి సుధాకర్ మల్లాది వాసు రజిని శ్రీనివాస్ అదేవిధంగా వారివారి వార్డు కౌన్సిలర్లు జెండా ఎగరేసి తెలంగాణ ప్రభుత్వం చేసే అభివృద్ధిలో మేమందరం కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉంటామని ప్రభుత్వం చేసే పనుల్లో మేము అందరం భాగస్వాములు అవుతారని ప్రజలందరికీ మీరు చేసే కార్యక్రమంలో ముందుంటామని వారు తెలిపారు

## 21 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేదీ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షులు నల్లోల రమేష్ గ్రామంలో ఎగురవేయడం జరిగింది అనంతరం మన కట్ట దగ్గర సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద నరసింహారెడ్డి కో ఆప్షన్ సభ్యులు పో రెడ్డి సురేందర్ రెడ్డి మదుపు గోపాల్ ఉపాధ్యక్షులు మదుపు శ్రీశైలం ప్రధాన కార్యదర్శి బొడుసు వెంకటేష్ యాదవ్ మరియు తెరాస నాయకులు దండి నరసింహ యాదవ్ బోసు పల్లి చంద్రశేఖర్ పో రెడ్డి రంగారెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఎన్నో వెంకట్రెడ్డి ,ఇంద్ర శ్రీ కృష్ణ ,హరి కృష్ణ ,మోహన్, కర్ణాకర్, నరకుడి ఆనంద్ ,శ్రీనివాస్ నల్లోల రవీందర్ ,బుగ్గ రాములు ,సురేందర్. మరియు పోచారం ఉపసర్పంచ్ భగీరథ సాగర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రియాజుద్దీన్ గౌర్రి గా రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కప్పపహాడ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామం అధ్యక్షులు ఉడుతల జలందర్ గౌడ్ జెండా ఆవిష్కరఫ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 27 ప్రజాపాలన ప్రతినిధి.: టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించడము జరిగింది. టిఆర్ఎస్వి టి ఆర్ ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,గ్రామం సర్పంచ్ సామల హంసమ్మాయాదగిరి రెడ్డి పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడము జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామలలో ప్రజలు అందరికి అనేక సంక్షేమ పథకాలు అందాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ బూడిద మాల్లరెడ్డి, బీసీ సెల్ మండల్ నాయకులు ఉడుతల శంకరయ్య గౌడ్,మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నిట్టు వీరయ్య,%జా% సెల్ నాయకులు ఎరుపుల యాదయ్య,చెర్వుఎంక దేవదాసు,తెరాస సీనియర్ నాయకులు నిట్టు శ్రీశైలం,జోరల పోచయ్య, ఎస్ఎంసి వైస్ చైర్మన్ జంగలి కిషన్,మాజీ ఎస్ఎంసి చేర్మెన్ ఉడుతల లచ్చులు గౌడ్ యువజన నాయకులు సామల శ్రీనివాస్ రెడ్డి, నిట్టు మహిపాల్, టిఆర్ఎస్వి గ్రామ నాయకులు ఏ. చంటి, నిట్టు మధు,గ్రామ నాయకులు జంగలి నర్సింహా, పల్లపు రవి,జంగలి దర్శన్,బుధుల జంగయ్య,పగిలా యాదయ్య,రావుల ఐలయ్య,నిట్టు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిజెపి ఆందోళన

### వరి రైతును మోసం చేసిన కేసీఆర్ ఎకరానికి 25వేలు ఇవ్వాలని డిమాండ్



మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్27, ప్రజాపాలన: ముఖ్యమంత్రి కేసిఆర్ మాటలకు నమ్మి వరి వేయకుండా నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆందోళన చేపట్టారు. పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని ఏవో కు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ మాటలు నమ్మి రాష్ట్రంలోని రైతులు వరి వేయకుండా తీవ్రంగా నష్టపోయారని అన్నారు, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి రెండు వారాలు గడుస్తున్న ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం తో రైతులకు చేతికి వచ్చిన పంట అమ్ముకొలేని పరిస్థితి లో ఉన్నారని అన్నారు. వడ్ల కొనుగోళ్ల సమయంలో ప్రతి బస్తా పై తాలు, తేమ పేరుతో కట్టింగులు చేయకుండా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, సరిపడా హమాలిలు, లారీలు, త్రాగు నీరు, కనీస వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, రజినిష్ జైన్, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బోలిషెట్టి తిరుపతి, చల్ల విశ్వంభర్ రెడ్డి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ముదాం మల్లేష్, జోగుల శ్రీదేవి, గాజుల ప్రభాకర్ పల్లి రాకేష్, రాచకొండ సత్యనారాయణ, బల్ల రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 న హైదరాబాద్లో జరిగే సభను విజయవంతం చేయాలి



వైరా : దశాబ్దాలుగా జరుగుతున్న గిరిజన గిరిజన నేతలు పోడు సాగు రైతులకు హక్కు పత్రాలు కొరకు గత 16 సంవత్సరాల క్రితం హక్కుల చట్టం వచ్చినా ఇంతవరకు అమలు జరగలేదు ఏ పాలకవర్గం ఏ రాజకీయ పార్టీలు పట్టించుకోలేదు హక్కుల చట్టాలను అమలు చేయాలనేది పేరుకు మాత్రమే ఇప్పటికైనా పోడు భూముల పై ఉన్నతస్థాయి సమీక్ష జరగాలని ఈ నెల 28న హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న ప్రభుత్వ ఆర్ ఎఫ్ ఆర్ వో పట్టాలు ప్రజలకు అందించాలని ఇప్పుదున్న వారిని కూడా పోడు భూముల సాగు దారుణంగా గుర్తించాలని ఫారెస్ట్ వారి నిర్బంధించి భూముల్లో కందకాలు తవ్వి హరితహారం పేరుమీద సాగు దారులపై అక్రమాలకు పాల్పడుతున్నారని ని ఫారెస్ట్ వారి నుండి తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఆర్ ఎఫ్ ఆర్ వో పట్టాలు ఉన్న నా గిరి ప్రకాష్ అనే వైద్యం ఐటీడీఏ నుండి వచ్చిన నిధులను బోర్లు వేయకుండా కరెంటు ఇవ్వకుండా నిర్బంధం చేస్తున్నాను వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకుంటే ఈనెల 28న హైదరాబాద్ జరగబోయే బహిరంగ సభలో కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నూతావత్తు వీరు నాయక్, మండల అధ్యక్షుడు అయినాల శ్రీనివాసరావు, జే మోషేపి కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్ పేటలో ఘనంగా తెరాస ఆవిర్బావ దినోత్సవ వేడుకలు





హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) :తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21వ ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా అమీర్ పేట్ డివిజన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వలు కాలనీలు,బస్తీలలో పార్టీ జెండా ఎగురవేసి ఒకరికొకరు స్వీట్లు వంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాజీ కార్పొరేటర్ శేషు కుమారి, డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు,సీనియర్ నేత అశోక్ యాదవ్ నేతృత్వంలో బల్కంపేట,బీ జె ఆర్ నగర్,ఎస్ ఎస్ బేకర్ రోడ్డు,ముస్లిం బస్తి,ఎస్ ఆర్ నగర్,సత్యం థియే టర్, ఢిల్లీ మిఠాయి వాల దగ్గర నాయకులు,కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొని జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ మని కుమార్,సత్యానారాయణ యాదవ్,కూతురు నరసింహ, వనం శ్రీనివాస్,రాజు ముదిరాజ్,సంపత్, సుమిత్ సింగ్,దర్శన్ సింగ్, కుష్వంత్ సింగ్,ప్రహ్లాద్ సింగ్, జోగిందర్ సింగ్,చరంజీత్ సింగ్,రాజేశ్వరి,గడ్డం బాబురావు,లక్ష్మి,అరుణ,లత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఆర్ఎస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు




మేడిపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్లోని బుద్ధ నగర్లో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్



మేడిపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్లో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ మంజుల రవీందర్ టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జావీద్ ఖాన్, టీఆర్ఎస్ నాయకులు సుఖ జయేందర్, కర్రె బలరాం, హాజీ, వార్డు సభ్యులు మల్లం వెంకటేష్ గౌడ్, చెరుకు మహేష్ గౌడ్, పాపయ్య, శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, రమణ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్, సుమిత్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 36వ వార్డు లో ఘనంగా తెరాస పార్టీ జెండా ఆవిష్కరణ




జగిత్యాల, ఏప్రిల్, 27 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో 21వ తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 36 వార్డు లో జెండా ఆవిష్కరించినారు. అనంతరం స్వీట్ల పంపిణి చేసినారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ నాయకత్వంలో జగిత్యాల అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మన్, భోగ చిన్న గంగాధర్ (జి అర్), చేట్టుపెల్లి సుధాకర్, గంగిపెల్లి వేణుమాధవ్, రాపర్తి గణేష్, బొంగొని పవణ్ గౌడ్, గట్ల శ్రీను, పులి గంగాధర్, కసారపు భాస్కర్ గౌడ్, నాగుల శ్రీనివాస్ గౌడ్, భోగ నాగ భూషణం, పులి మహేష్, గంగిపెల్లి పవన్ మరియు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తమిళంలోకి 'సర్కారు వారి పాట'.. టైటిల్ ఇదేనా..?

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం "సర్కారు వారి పాట". పరశురామ్ పెట్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. 'సర్కారు వారి పాట' సినిమా మే 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రాన్ని తమిళ్ లో కూడా రిలీజ్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని టాక్ నడుస్తోంది. తమిళనాడులో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్ ను ఒకేసారి విడుదల చేయనున్నారని అంటున్నారు. మహేష్ బాబుకు తమిళనాడులో మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే అగ్ర హీరో నటించే సినిమాలు క్రమం తప్పకుండా తమిళంలోకి డబ్ చేస్తుంటారు. 'స్పైడర్' సినిమాతో నేరుగా కోలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన మహేష్.. 'శ్రీమంతుడు' చిత్రాన్ని



డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు. మహేశ్ చివరి సినిమా 'సరిలేరు నీకెవ్వరు' ను కరోనా ఫస్ట్ వేవ్ పాండమిక్ తర్వాత "ఇవణ్ణుకు సరియానా అలిల్లై" అనే పేరుతో తమిళంలోకి అనువదించారు. తమిళనాట మహేష్ కి ఉన్న మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు "సర్కారు వారి పాట" చిత్రాన్ని డబ్బింగ్ చేసి విడుదల చేయనున్నారని తెలుస్తోంది. తమిళ్ లో ఈ చిత్రానికి తాత్కాలికంగా 'పుదియ అరసాంగం' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. దీనికి 'కొత్త ప్రభుత్వం' అనే అర్థం వస్తుంది. తమిళనాడు ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లచే ఈ సినిమా విడుదల కాబోతోందని చెబుతున్నారు. రాబోయే రోజుల్లో తెలుగు ప్రమోషన్స్ తో పాటుగా తమిళ టైటిల్ - పాటలు - ట్రైలర్ మరియు ఇతర అప్డేట్లు రానున్నాయని నెట్టింట ప్రచారం జరుగుతోంది. 'భరత్ అనే నేను' 'మహర్షి' 'సరిలేరు నీకెవ్వరు' వంటి హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న మహేష్.. ఈసారి "సర్కారు వారి పాట" సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంటారని అభిమానులు భావిస్తున్నారు. ఇందులో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా.. సముద్రఖని - ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళ రిలీజ్ కు మహేశ్ తో పాటుగా వీరు ముగ్గురూ అడ్వాంటేజ్ గా మారే అవకాశం ఉంది. 'సర్కారు వారి పాట' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ - %+వీదీ% ఎంటర్టైన్మెంట్ మరియు 14 రీల్స్ ప్లస్ బ్యానర్లపై రూపొందిస్తున్నారు. నవీన్ యెర్నేని - వై. రవిశంకర్ - రామ్ ఆచంట - గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆర్ మధి ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించగా.. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ చూసుకుంటున్నారు

# 'మేజర్' రిలీజ్ డేట్ మళ్లీ మారింది..!




వర్సటైల్ యాక్టర్ అడివి శేష్ టైటిల్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ "మేజర్". 26/11 ముంబై ఉగ్రవాద దాడులలో వీరమరణం పొందిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ స్ఫూర్తిదాయకమైన జీవితం ఆధారంగానీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. "మేజర్" అనేది అడివి శేష్ కు మొదటి పాన్ ఇండియా చిత్రం. అందుకే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని పనులను నిశితంగా పర్యవేక్షిస్తున్నాడు. మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితంపై సినిమా తీయాలని ప్లాన్ చేయడమే కాదు.. మేకింగ్ లోనూ ప్రతి విషయంలో చాలా శ్రద్ధ వహిస్తున్నాడు. శేష్ ఇందులో హీరోగా నటించడమే కాకుండా కథ - స్క్రీన్ ప్లే కూడా సమకూర్చారు. శశి కిరణ్ తిక్క ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'మేజర్' మూవీ కోసం మేకర్స్ సరికొత్త రిలీజ్ డేట్ ను లాక్ చేశారు. 2022 జూన్ 3న ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో ఇంటెన్స్ గా చూస్తున్న శేష్ నుదిటిపై గాయాన్ని చూడొచ్చు. అలానే బ్యాగ్రౌండ్ లో ఉగ్రవాదుల దాడుల కారణంగా మంటల్లో కాలిపోతున్న తాజ్ హోటల్ ను మనం గమనించవచ్చు. 'మేజర్' సినిమా తెలుగు హిందీ మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. నిజానికి ఈ బయోపిక్ ని గతేడాది జూన్ లోనే రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేశారు. కరోనా పాండమిక్ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే అనేకసార్లు వాయిదా వేస్తూ వచ్చారు. చివరగా మే 27న వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు మరో వారం ముందుకు జరిపి జూన్ 3న థియేటర్లలోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుకు చెందిన %+వీదీ% ఎంటర్టైన్మెంట్ మరియు %ూాయా% మూవీస్ తో కలిసి సోనీ పిక్చర్స్ ఫిల్మ్స్ ఇండియా సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సందీప్ బాల్యం యుక్తవయస్సు మరియు సైన్యంలో అతని సేవల దగ్గర నుంచి.. ముంబై దాడి యొక్క విషాద సంఘటనల వరకు అతని జీవితానికి సంబంధించిన విభిన్న కోణాలను 'మేజర్' సినిమా స్పృశిస్తుంది. ఇందులో అడివి శేష్ ప్రేయసిగా బాలీవుడ్ భామ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటించగా.. శోభితా ధూళిపాళ్ళ - ప్రకాష్ రాజ్ - రేవతి - మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. 'మేజర్' చిత్రానికి అబ్బూరి రవి ఈ చిత్రానికి సంభాషణలు రాయగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'హృదయమా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. అలానే చిత్ర టీజర్ దాని గ్రిప్పింగ్ కథనం మరియు అత్యున్నత సాంకేతికతలతో అద్భుతమైన రెస్పాన్స్ తెచ్చుకుంది. వంశీ పచ్చిపులుసు ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ నిర్వహించారు.

# విప్లవ గీతంలో వీరమల్లులు ఇలా!

ఆచార్య రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. విడుదలకి ఇంకా రెండు రోజులే సమయం ఉంది. మరోవైపు ప్రచారం జోరుగా సాగుతోంది. తండ్రీ-తనయులు చిరంజీవి-రామ్ చరణ్ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. తొలిసారి తండ్రి-కుమారుల ద్వయం వెండి తెరపై కీలక పాత్రల్లో మెప్పించడానికి రెడీ అవుతున్నారు. అతిథి పాత్రల్లో ఎంటర్ అయిన చరణ్ పాత్ర సినిమాలో ఎంత క కీలకంగా మారిందో తెలిసిందే. సిద్ధ పాత్ర తెరపై కనిపించినంత సేపు ఆచార్య పాత్రకి పోటాపోటీగా ఉంటుందని తెలుస్తుంది. రెండు పాత్రల యాక్షన్ ఎపిసోడ్స్ సినిమాలో ప్రత్యేక ఆకర్షణ నిలుస్తాయని ప్రచారం సాగుతోంది. కొరటాల మార్క్ సెన్సిబుల్ యాక్షన్ తో ఆద్యంతం ఆకట్టుకుంటారని అంచనాలు నెలకొంటున్నాయి. తాజాగా ఆన్ సెట్స్ స్టిల్ ఒకటి బయటకు వచ్చింది. ఇందులో చిరు-చరణ్ .. ఆచార్య.. సిద్ధ పాత్రల ఆహార్యంలో కనిపిస్తున్నారు. ఇద్దరు నక్సలైట్ దుస్తుల్లో ఆద్యంతం ఆకట్టుకుంటున్నారు. వెనుక భారీ ఎత్తున జనం చూస్తుంటే వీరులిద్దరు విప్లవ గీతంతో పోరాటానికి పిలుపునిస్తున్నట్లు కనిపిస్తుంది. షూటింగ్ కామెరాలో చిరు.. చరణ్ ఇద్దరు సాంగ్ షూట్ ని పరిశీలిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇన్ స్టా గ్రామ్ లో అప్ లోడ్ అయిన ఫోటోల ఇప్పుడు సోషల్ మీడియా మొత్తం వైరల్ గా మారింది. చిరు-చరణ్ అభిమానులు స్టార్ హీరోలిద్దర్ని ఇలా చూసుకుని మురిసిపోతున్నారు. ఇక ఈ ఫోటోకి పాకిస్తాన్ లోని సింద్ నుంచి కూడా అభిమానులు స్పందిచడం విశేషం. లాట్ ఆఫ్ లవ్



అండ్ రెస్పక్ట్ సర్ అంటూ ఓ సింద్ ముస్లీం అభిమాని కామెంట్ చేసాడు. సినిమాలో చిరంజీవి రెండు విభిన్న పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకటి నక్సలైట్ పాత్రకాగా.. మరోకటి ప్రభుత్వ ఎండో మెంట్ అధికారి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఏ పాత్రతో ప్రారంభించి ఏ పాత్రతో ముగిస్తారు? అన్నది తెలియాలంటే 29 వరకూ వెయిట్ చేయాల్సిందే. ఈ చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహించారు. కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ-మ్యాట్నీ ఎంటర్ టైన్ మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# 'కేజీఎఫ్' ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్ చెప్పేసిన యశ్

'కేజీఎఫ్' ఫ్రాంచైజీ నుంచి చాప్టర్ -3 ఉంటుందా? ఉండదా? అన్న దానిపై సందిగ్దత నెలకొన్న సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్-1' రిలీజ్ అయిన సమయంలోనో చాప్టర్ -2 కూడా ఉంటుందని అధికారికంగా ప్రకటించారు. చాప్టర్ -1 భారీ సక్సెస్ నేపథ్యంలో చాప్టర్ -2పై రెట్టించ అంచనాలు నెలకున్నాయి. అదే అంచనాలతో రిలీజ్ అయి సంచలనాలు సృష్టించింది. అయితే చాప్టర్ -3 విషయంలో మేకర్స్ క్లారిటీ ఇవ్వలేదు. రాకీ భాయ్ పాత్రకి రమీకాసేన్ ప్రభుత్వం ముగింపు పలికినట్లు చూపించారు. డిఫెన్స్ ఫోర్స్ దాడితో రాకీభాయ్ సామ్రాజ్యాన్ని అంతమొందించినట్లు...రాకీభాయ్ దేశం వదిలి పారిపోతున్నట్లు.. ఈ క్రమంలో భారీ నౌకపై త్రివిద దళాల దాడులతో రాకీ భాయ్ అంతమైనట్లు చూపించారు. దీంతో 'కేజీఎఫ్' కథ ఇక్కడితో ముగిసినట్లేనని దాదాపు అంతా ఓ అంచనాకి వచ్చారు. అయితే 'కేజీఎఫ్' లో చెప్పాల్సిన కథ ఇంకా ఉంది. గేట్ -3 దగ్గర నుంచి గేట్ -9 వరకూ ఇంకా చాలా మిస్టరీ ఉందన్నది కల్పిత కథలో అర్థమవుతుంది. రాకీభాయ్ అధీరాని అంతమొందించినప్పటికీ 'కేజీఎఫ్' సామ్రాజ్యంలో ఎంత మంది గరుడాలైనా.. అధీరాలైనా సృష్టించడానికి వీలుంది. ఎంట్రీ గేట్ నుంచి ఎగ్జిట్ గేట్ వరకూ చాలా పాత్రల్ని క్రియేట్ చేయడానికి ఆస్కారం ఉందన్నది విశ్లేషకుల మాట. ఆ సంగతి పక్కనబెడితే 'కేజీఎఫ్ -3' అస్పష్టతో ఉన్నప్పటికీ చాప్టర్ -3 కోసం పాన్ ఇండియా మొత్తం ఎదురుచూస్తుంది అన్నది వాస్తవం. 'కేజీఎఫ్ -3' రిలీజ్ కోసం ఫ్యాన్స్ లో ఎగ్జైట్ మెంట్ కనిపిస్తుంది. అయితే ఆ ఎగ్జైట్ మెంట్ పై ఏమాత్రం నీళ్లు చల్లకుండా యశ్ చాప్టర్ -3 పై క్లారిటీ ఇచ్చేసారు. ఓ హాలీవుడ్ ఎంటర్ టైన్ మెంట్ పోర్టల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో యశ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. 'కేజీఎఫ్ గురించి ప్రేక్షకులకు చెప్పడానికి ఇంకా చాలా కథ ఉంది. అందువల్ల చాప్టర్ -3కి అవకాశం ఉందని కచ్చితంగా చెప్పగలను. 'కేజీఎఫ్-2' సెట్స్ లో ఉన్నప్పుడే ప్రేక్షకులకి కథని ఒక్క భాగంలో చెప్పలేమని అర్థమైంది. పార్ట్ -3 బయటకు వచ్చేలా.. తగినన్ని భాగాలు.. క్లూస్ వదిలాము. ప్రస్తుతానికి చాప్టర్ -2ని ఆస్వాదించండి. కచ్చితంగా చాప్టర్ -3 ఉంటుంది. కానీ అది ఎప్పుడు అన్నది కచ్చితంగా చెప్పలేను' అని వెల్లడించారు. దీంతో చాప్టర్ -3 ఉంటుందని ఓ క్లారిటీ వచ్చేసింది. ఇప్పటివరకూ మూడవ భాగం ఉంటుందా? ఉండదా? అన్న సందేహాలకు యశ్ పుల్ స్టాప్ పెట్టేసారు. 'కేజీఎఫ్' ఫ్యాన్స్ కి కిక్కిచ్చే న్యూస్ చెప్పేసారు. అలాగే 'ఆర్ ఆర్ ఆర్' ..'కేజీఎఫ్' చిత్రాలు ఇండియన్ సినిమా వైభవాన్ని చాటుతున్నాయి. ప్రపంచం ఇప్పుడు మన భూభాగం. రెండు చిత్రాలు దేశీయ సామార్థ్యాన్ని మెరుగు పరిచాయి. త్వరలో వరల్డ్ బాక్సాఫీస్ నే షేక్ చేస్తామని ధీమా వ్యక్తం చేసారు.



# కమ్ముల "లీడర్ 2" కి హీరో దొరికేసాడా.?

మన టాలీవుడ్ లో ఉన్నటువంటి ఉండే రేటెడ్ స్టార్ దర్శకుల్లో శీకార్ కమ్ముల కూడా ఒకరు, తనదైన సినిమాలతో కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే శేఖర్ కమ్ముల లేటెస్ట్ గా "లవ్ స్టోరీ" సినిమాతో హిట్ కొట్టారు. ఇక దీని తర్వాత మరిన్ని ఆసక్తికర ప్రాజెక్ట్స్ తాను చెయ్యనున్నారు. మరి వీటిలో తన కెరీర్ లో ఒక బెస్ట్ వర్క్ అయినటువంటి "లీడర్" సినిమాకి కూడా సీక్వెల్ ఒకటి. మొదటి సినిమా రానా దగ్గుబాటి తో తీయగా దీని సీక్వెల్ కోసం ఎపుడు నుంచో ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఇప్పుడు ఈ సీక్వెల్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. ఈ సినిమాకి గాను శేఖర్ కమ్ముల తమిళ స్టార్ హీరో సూర్య పేరును పరిశీలిస్తున్నారట. అయితే సూర్య పేరు కూడా ఒక మంచి ఛాయిస్ అని చెప్పాలి. కాకపోతే ఇందులో ఎంతమేర నిజముందో ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుందో అనేవి తెలియాల్సి ఉంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989